


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 23-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 247 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గ్రామ వాలంటీర్ల నియామకానికి జీవో జారీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గ్రామ సెక్రటేరియట్ వాలంటీర్ల ఉద్యోగాలు భర్తీకి గాను ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ జీవో ప్రకారం గ్రామ వాలంటీర్లలో 50 శాతం పోస్టులు మహిళలకు

తరువాయి 2లో..

# పోలవరం నిగ్గుతేల్చండి



- ఇంజినీరింగ్ పనులపై పునఃసమీక్ష
- పారదర్శకంగా టెండర్లు రూపొందించాలి
- వచ్చే సమావేశానికి వివరాలతో రండి
- గత ప్రభుత్వం నిర్వాకంవల్లే ఈ పరిస్థితి
- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

అమరావతి: రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంజినీరింగ్ పనుల పునఃసమీక్షకు నియమించిన ఉన్నతస్థాయి కమిటీతో తాడేపల్లిలోని తన నివాసంలో శనివారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. కమిటీ నియమించిన తర్వాత తొలిసారి భేటీ నిర్వహించిన సీఎం.. ఆ కమిటీ ఎలా పనిచేయాలనే అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల అంచనాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. జలవనరులతో పాటు, రహదారులు భవనాల శాఖ, మున్సిపల్, సీఆర్డీఏ శాఖలోని కాంట్రాక్టులపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. వరద ముప్పు ఉన్న ప్రాజెక్టులపై తొలుత సమీక్షించాలని సూచించారు. పోలవరం పనుల్లో అక్రమాలపై నిగ్గు తేల్చాలని ఆదేశించారు. ప్రాజెక్టుల వారీగా వివరాలతో వచ్చే సమావేశానికి రావాలని తెలిపారు. ప్రాజెక్టుల్లో అవినీతి జరగడానికి వీల్లేదు. టెండర్ల విధానాన్ని అత్యంత పారదర్శకంగా రూపొందించాలి. వ్యవస్థను బాగుచేసుకోవడానికి తపిస్తున్నాం. కళ్లు మూసుకోండని నాపై ఒత్తిడి తెచ్చారు... అయినా అవినీతిపై పోరాటానికి సిద్ధమయ్యా. ఒక పని రూ.100కు బదులుగా రూ.80కే జరుగుతుంటే రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాం. మన ప్రభుత్వం పారదర్శకత దేశానికి ఒక సంకేతం పంపాలి. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటును కోరాం. రాష్ట్రం తీవ్ర ఆర్థిక నష్టాల్లో ఉంది. అవినీతి వల్ల పరిస్థితి మరింత దారుణంగా

తరువాయి 2లో..

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## ధర్మకర్తల మండలి చైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి ప్రమాణం



తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేశారు.

శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వారు సన్నిధిలో జరిగిన కార్యక్రమంలో ఈవో అనిల్ కుమార్ సింఘాల్.. వైవీ సుబ్బారెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, సినీ నిర్మాత దిల్‌రాజు, పాలక మండలి మాజీ సభ్యుడు రౌతు సూర్యప్రకాశరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్థికశాఖ అధికారులతో కీలక సమీక్ష

- జులై 10 నుంచి బడ్జెట్ సమావేశాలు
- నవరత్నాల అమలు.. ప్రాధాన్యత కల్గిన ప్రాజెక్టులు.. ఎన్నికల హామీల అమలు..
- వివిధ పథకాల అమలుకు కేటాయింపులెలా?

అమరావతి: ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమావేశమయ్యారు. జులై 10 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమ్యాలను అధికారులకు వివరించడంతో పాటు దేనికి ఎంత కేటాయింపులు చేయాలనే అంశంపై సీఎం సమీక్షిస్తున్నట్టు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నవరత్నాల అమలు, ప్రాధాన్యం కల్గిన ప్రాజెక్టులు, ఎన్నికల హామీలను నెరవేర్చడంతో పాటు ఏయే అంశాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి? ఆయా కార్యక్రమాల అమలుకు నిధుల సమీకరణ ఎలా? తదితర అంశాలపై కీలకంగా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. అక్టోబర్ నుంచి రైతు భరోసా కింద రైతులకు రూ.12,500, జనవరి నుంచి అమ్మఒడి కింద ప్రతి కుటుంబానికి రూ.15 వేలు చెల్లించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయా పథకాలకు సంబంధించి కేటాయింపుల అంశంపైనా సీఎం అధికారులతో చర్చిస్తున్నారు. ఈ భేటీకి ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో పాటు సీఎం ప్రత్యేక కార్యదర్శి రమేశ్ తదితరులు హాజరయ్యారు.



## ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా విజయసాయి రెడ్డి

అమరావతి: వైకాపా ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఢిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఆయనను నియమించారు. కేబినెట్ హోదాతో ఆ పదవిలో నియమిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం వెల్లడించారు. గత

తరువాయి 2లో..

# ప్రజావేదిక చంద్రబాబు సొంతంకాదు

## పంచాయితీరాజ్ శాఖ మంత్రి బొత్స



అమరావతి: వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయనకు ఎలాంటి అధికారిక నివాసం, గౌరవం కల్పించారో ఇప్పుడు చంద్రబాబుకూ అలాగే కల్పిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.

అమరావతిలోని ప్రజావేదిక వద్ద తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు మీడియా సమావేశం నిర్వహిస్తున్న సమయంలో మంత్రి బొత్స అక్కడికి వచ్చారు. కలెక్టర్ల సదస్సు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవి నుంచి దిగిపోయాక చంద్రబాబు గౌరవంగా వెళ్లిపోవాలని, ప్రజావేదిక తనదే అనుకోవడం మాత్రం తగదన్నారు. ప్రజావేదిక చంద్రబాబు సొంత భవనం కాదన్నారు. చంద్రబాబు లేఖ ఇచ్చినా ప్రభుత్వం వచ్చి ఎన్ని రోజులైందని ప్రశ్నించారు. ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొనేందుకు సమయం పడుతుందని బొత్స స్పష్టంచేశారు. గతంలో కలెక్టర్ల సదస్సు ప్రజావేదికలో నిర్వహించినందువల్లే ఇప్పుడూ అక్కడే నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

# మాపై కోపంతో పోలవరం ఆపొద్దు

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



విజయవాడ: తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కర్నూలులో మూడు రోజులు జలదీక్ష చేసిన జగన్ అప్పుడు ఏమి మాట్లాడారో గుర్తు చేసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హితవుపలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా జగన్ చేసిన జలదీక్ష ప్రసంగం వీడియోను ఉమా విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రదర్శించారు. జగన్ నిన్న కాళేశ్వరం వెళ్లాలి కాబట్టి మొన్న పోలవరం వెళ్లినట్టు ఉందన్న దేవినేని... పోలవరంలో కంటే కాళేశ్వరంలోనే ఎక్కువ సమయం గడిపారని విమర్శించారు. కాళేశ్వరం నిర్మిస్తే ఆంధ్రా-తెలంగాణ.. భారత్-పాకిస్తాన్‌లా మారతాయని జలదీక్షలో జగన్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని.. తమపై కోపంతో పోలవరం పనులు ఆపటం సరికాదని హితవు పలికారు.
పోలవరం డిజైన్‌లు దేవినేని ఎలా చెబితే అలా చేయరని, కేంద్రానికి పోలవరం ఇస్తానని జగన్ ఢిల్లీలో చెప్పిన

తరువాయి 2లో..

# బాబు ఊర్లో లేని సమయం చూసి..

## ఇది కక్ష సాధింపు చర్యే: యనమల

అమరావతి: ప్రజావేదికలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యక్తిగత సామాన్లను ప్రభుత్వ సిబ్బంది బయటపడేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా సామాన్లను బయట పడేయడమేంటని తెదేపా నేతలు మండి పడుతున్నారు.

### ఏం జరిగిందంటే..

వైకాపా అధికారం చేపట్టాక తొలి కలెక్టర్ల సదస్సుకు ప్రజావేదిక వేదికగా మారింది. తొలుత వెలగపూడి సచివాలయంలోని అయిదో బ్లాక్ సమావేశ మందిరంలో సదస్సు

తరువాయి 2లో..




## చర్చలు సఫలం.. జూడాల సమ్మె విరమణ




హైదరాబాద్: తమ డిమాండ్ల సాధన కోసం తెలంగాణలో ఆందోళన బాట పట్టిన జూనియర్ వైద్యులు ఎట్టకేలకు సమ్మె విరమించారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్‌తో శనివారం జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. బోధనాసుపత్రుల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు పెంపును నిరసిస్తూ జూడాలు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. అలాగే, అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీలను భర్తీ

తరువాయి 2లో..



# బాల నేరస్థుల పునరావాసంపై సుప్రీం ఆదేశాలు అమలు పర్చండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



విజయనగరం : సమాజంలో జరిగిన వివిధ నేరాల కారణంగా పరోక్షంగా బాధితులుగా మారుతున్న చిన్నారులకు పునరావాసం కల్పించే బాధ్యత ప్రభుత్వం పై ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ అన్నారు. చిన్నారులతోనే దేశ భవిష్యత్ ఉందని, వారి సంక్షేమం ,పునరావాసం పట్ల సమాజానికి కూడా బాధ్యత వుందని స్పష్ట చేశారు. శనివారం బాల నేరస్థులు, సంక్షేమంపై పోలీసు అధికారులు, బాల నేరస్థుల సంక్షేమ అధికారులతో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కోర్ట్ ప్రాంగణంలో న్యాయసేవాసదన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ బాల నేరస్థుల పునరావాసంపై దేశ సర్వోత్తమ న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు పలుతీర్పులు ఇచ్చిందని వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, న్యాయాధికారులపై ఉందని అన్నారు. వివిధ కేసుల్లో సాక్షులుగా ఉన్న బాలల రక్షణపై సుప్రీంకోర్ట్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. బాలలకు మధ్యంతర భృతి కూడా కల్పించాలని పేర్కొన్నారు. దీనిని కల్పించడంలో విచారణాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లుకు ముఖ్యమైన బాధ్యత ఉందన్నారు. జిల్లాలో న్యాయస్థానాల్లో జూలై 1వ తేదీ నుండి దీనిని అమలు చేసేందుకు సిద్ధం కావాలని అన్నారు. పిల్లల దత్తత పేరుతో అనేక రకాలుగా అక్రమాలు జరుగుతున్నాయని విదేశాల్లో నివసించే కొందరు వీరిని దత్తత పేరుతో తీసుకెళ్ళి పనివారుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. వాటిని నిరోధించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రాజకుమారి మాట్లాడుతూ తెలియక చేసిన తప్పులకు నేరస్థులుగా పరిగణించకుండా వారిని సంస్కరించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆ బాధ్యత పోలీసు అధికారులు గుర్తించాలన్నారు. పిల్లల అమాయకత్వం, అపరిపక్వత వల్ల చేసే తప్పుల్ని ప్రారంభదశలోనే తల్లిదండ్రులు సరిదిద్దాలని అన్నారు. తల్లిదండ్రులు లేఉని పిల్లఉ మంచిచెడులు తెలియక తప్పులు చేస్తారని వారిని సరైన మార్గంలో పెట్టి వారి పునరావాసానికి కూడా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో బాలల మానసిక స్థితి, కౌన్సిలింగ్ మెళుకువలపై మానసిక నిపుణులు ఎన్.వి.సూర్యనారాయణ, బాలల పట్ల స్నేహపూర్వక న్యాయసేవలు అంశంపై జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి లక్ష్మీరాజ్యం ,బాల నేరస్థుల రక్షణ, పునరావాసం చట్టం పై జిల్లా ప్రొబేషనరీ అధికారి ఎస్.శరత్ బాబు ప్రసంగించారు. ఇందులో జిల్లా మూడవ అదనపు సెషన్స్ జడ్జి భీమారావు, మార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వి.శ్రీనివాసరావు, మహిళా శిశు అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ధ్యేయంగా.... చిత్తశుద్ధితో .....



విజయనగరం : పరిశుభ్రతే ధ్యేయంగా పారిశుద్ధ్య కార్మికులు, పర్యవేక్షకులు క్షేత్ర స్థాయిలో విధులు అంకిత భావంతో నిర్వర్తించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రోజువారి పర్యటనలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఇంటింటికి చెత్తసేకరణ సక్రమంగా జరుగుతుందో లేదో అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, కాలువల ప్రక్కన మొక్క లను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను సేకరించినప్పుడే తడి, పొడి చెత్తలను వేరు చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలందరూ తడి, పొడి చెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యంను మెరుగుపరిచి, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దేం దుకు పారిశుద్ధ్య సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు చిత్తశుద్ధితో నిర్వర్తిం చాలన్నారు. ప్రతీసారి కాలువ ప్రక్కన మొక్కలు తొలగించాలని ఆదేశిస్తున్నా, ఎందుకు నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విధులు పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బంది తీరు మార్చుకొనేలా తాఖీదులతో సరిపెడుతున్నామని, అప్పటికీ పనితీరు మారకపోతే షోకాజ్ నోటీసులు జారీ, సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# రైతులకు ఎక్స్పోజర్ విజిట్



విజయనగరం :మహారాష్ట్రలోని చెరుకు పండించే నూతన పద్ధతులు తెలుసుకుని రావాలని మహారాష్ట్ర ఎక్స్పోజర్ విజిట్‌కు శనివారం జిల్లాలోని రైతులను పర్యటన నిమిత్తం పంపించారు.,. ఈసందర్భంగా పయనమౌతున్న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మహారాష్ట్రలో రైతులు చెరుకు పండించడంలో అవలంభిస్తున్న నూతన పద్ధతులను తెలుసుకుని మన జిల్లా లో ఆ పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొంది రైతులు లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. అక్కడి రైతులను పరిచయం చేసుకుంటూ అక్కడ సాగులో అవలంభిస్తున్న విధానాలను మీ మండలాల్లో ఇతర రైతులకు కూడా తెలిపి మంచి దిగుబడులు తేవాలని సూచించారు. ఈ పర్యటనలకు జిల్లాలో జామి, కొత్తవలస, ఎల్.కోట, వేపాడ, ఎస్.కోట మండలాల నుంచి సుమారు 40 మంది రైతులు మహారాష్ట్ర పయనమయ్యారు.

# ఆధ్యాత్మికతతో మెరుగైన సమాజం

## - రాష్ట్ర సమాచార కమిషనర్ బి.రమణ కుమార్



దేవరాపల్లి : ప్రతి ఒక్కరిలో భక్తి భావాలు కలిగిన చోట ఆధ్యాత్మికతతో మెరుగైన సమాజం మెరుగైన గ్రామా లుగా ప్రసిద్ధి చెందుతాయని రాష్ట్ర సమాచార కమిషనర్ బి. రమణ కుమార్, అన్నారు. మండలంలోని జివిఎంసి జీరో పాయింట్ కెనాల్‌కు సమీపంలో షిర్డీ సాయిబాబా భక్తుడు, రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.జయశీలరావు, తన స్వంత భూమిలో షిరిడీ సాయిబాబా ఆలయాన్ని నిర్మించేందుకు తమ వంతు సాయంగా అరెకరం భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందు కొచ్చారు. ఈ విషయమై స్పందిస్తూ ఆరిలోవ షిర్డీ సాయిబాబా భక్తుడు బి.రమణకుమార్ ,స్వామివారికి ఒక లక్ష నూట పదహారు రూపాయలు షిరిడీ సాయిబాబా దేవాలయ నిర్మాణాలకు విరాళంగా అందజేశారు. దేవాలయాల నిర్మాణం వలన ప్రతి ఒక్కరిలో భక్తి భావాలు వెల్లివిరిసి అటు పట్టణాల్లోనూ ఇటు పల్లెల్లోనూ మెరుగైన సమాజం భక్తి భావాల వల్లనే ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగిరెడ్డి తులసి, బి .కొండలరావు, డిప్యూటీ తహశీల్దార్ కె. త్రినాథరావు, ఎస్ ఐపి నరసింహమూర్తి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రరావు, మండల సర్వే పి.నరసింహమూర్తి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవాలు



దేవరాపల్లి : మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో వెలసియున్న శ్రీ ఉమా నీల కంఠేశ్వర స్వామి ఆలయంలో పెదనందిపల్లి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక ఆలయ శిఖర విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ వేడుకలు ఘనంగా శనివారం జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ మాట్లాడుతూ స్విస్తీ శ్రీ చాంద్రమాన శ్రీ వికారి నామ సంవత్సరం జ్యేష్ట బహుళ పంచరి సిద్ధివారం ఉదయం 10-50నిమిషములకు ధనిష్ఠా నక్షత్ర సింహ లగ్న శుభ పుష్కరాశమునందు వినాయక విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ వేడుకలు కన్నుల పండుగ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వేడుకలను తిలకించేందుకు గ్రామంలోని భక్తులు చుట్టుపక్కల నుంచి వచ్చిన భక్తజనంతో గ్రామమంతా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

# రంగురాళ్ళ తవ్వకాల నిందితుడు పట్టివేత



చోడవరం : వి.మాడుగుల మండలం జలంపల్లి పంచాయతీ పిట్టగడ్డ సమీపంలో కూటకుండమ్మా కొండపై గతంలో రంగురాళ్ళ తవ్వకాలు జరిగినపుడు ఫారెస్ట్ డిపార్టుమెంటు వారు వాళ్ళను నిఘావేసి పట్టు కొని హరెస్టు చేసి ఛార్జ్ షీట్ కేసు ఫైల్ చేయడం జరిగింది. అప్పటినుంచి ఫారెస్ట్ డిపార్టుమెంటు వారు స్ట్రైకింగ్ ఫోర్స్ వారు మరియు బేస్ క్యాంపువారు ఫారెస్ట్ సిబ్బంది రెండు సవంత్సరాలు నుండి నిఘావేసి తిరుగు తున్నప్పటికీ జలంపల్లి ప్రాంతవాసులు తెల్లవారు జామున మూడుగంటల ప్రాంతంలో చీకట్లో త్రవ్వకాలు జరపడంతో ఫారెస్ట్ సిబ్బంది నిఘావేసి పట్టుకోవడంలో నిందితుల్లో కాంట్యాడ వెంకటరమణ అనే వ్యక్తిని పట్టుకొని (ముప్పయి ఐదు సం॥)గల ముద్దాయిని తమకష్టడీలోకి తీసుకుని అరెస్టు చెయ్యడం జరిగింది ముద్దా యిని విచారిస్తున్నామూ త్వరలో మిగతావారిని కూడా పట్టుకోవడం జరుగుతుందని చోడవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామనరేష్ బిర్లంగి అన్నారు.

# కిడ్స్ గార్డెన్స్ పబ్లిక్ స్కూలు ఆరోపణలు అవాస్తవాలు

**'మా ప్రేమ' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తోట వెంకటసాయి ముకుంద**



విశాఖపట్నం: కిడ్స్ గార్డెన్స్ పబ్లిక్ స్కూలు తనపై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవలని 'మా ప్రేమ' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తోట వెంకటసాయి ముకుంద పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విద్యాదానం పేరుతో మా ప్రేమ సంస్థ ద్వారా తాను మోసాలకు పాల్పడుతున్నట్లు కిడ్స్ గార్డెన్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిలక్ష్మి చేసిన ఆరోపణలు ఖండిస్తున్నట్లు చెప్పారు. నిరుపేద విద్యార్థులకు తమ సంస్థ చేయూతనిస్తుందని అన్నారు. గత రెండేళ్ల నుంచి ఆ స్కూలులో 350మందికి పైగా విద్యార్థులను చేర్పించడం జరిగిందన్నారు. వారందరికీ చేర్పించిన ఏడాది స్కూల్ ఫీజులు తామే కడుతున్నట్లు చెప్పారు. కొందరు విద్యార్థులు ఆ స్కూలు నుంచి బయటకు వెళ్ళిపోతుండటంతో అది నేనే చేయిస్తున్నాననే కోపంతో తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వెల్లడించారు. అలా ప్రచారం చేయడం సరికాదని అన్నారు. తన మీద ప్రిన్సిపాల్ సాయిలక్ష్మి ఎన్ని ఆరోపణలు చేసినప్పటికి ఆమెపై తనకున్న గౌరవం, అభిమానం ఇంకా అలాగే ఉన్నాయని చెప్పారు. సుమారు వెయ్యిమంది విద్యార్థులకు విద్యామృతం పేరున సహాయం చేయాలని విద్యార్థులకు చేయూతనివ్వడం జరిగిందని, ఒక్కొక్కరికి మొదటగా రూ.500లు, పాలు, గుడ్డు అందివ్వడం జరిగిందని చెప్పారు. అలాగే స్టేషనరీ, స్కూల్ యూనిఫారంలు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు పేద మహిళలకు, వృద్ధులకు చేయూతనివ్వడం జరిగిందని వెల్లడించారు. ఇలా తాము మంచి పనులు చేస్తుంటే, తమ మీద ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇకమీదట ఇలాంటి ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

# యాచకులకు నిత్యావసరవస్తువుల పంపిణీ



విజయనగరం : స్థానిక ఫూల్‌బాగ్‌లోని ఉన్న 60 యాచకకుటుంబాలకు శనివారం దిగోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ 20 వలే రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసింది. సంస్థ దాతృత్వవారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం శనివారం చేపట్టామని అధ్యక్షులు రాధికమంగి పూడి తెలిపారు. దీనిలో సంస్థసభ్యులు రవి, హరి, కృష్ణారావు, సుధ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# పోలవరం నిగ్గుతేల్చండి

తయారైంది. అవినీతిని సహించబోమని పైనుంచి కింది స్థాయి వరకూ గట్టి సంకేతం పోవాలి. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం గందరగోళం చేసింది. స్పిల్‌వే పూర్తి చేయకుండానే కాఫర్ డ్యామ్‌కు వెళ్లారు. కాఫర్ డ్యామ్ కూడా పూర్తి చేయకుండా వదిలేశారు. భారీగా వరద వస్తే నాలుగు నెలల పాటు పనులు చేపట్టలేని పరిస్థితి. గత ప్రభుత్వం నిర్వాకం వల్లే ఈ పరిస్థితి అని సీఎం వివరించారు. 15 రోజుల్లో నిపుణుల కమిటీతో మరోసారి సమావేశం కావాలని జగన్ నిర్ణయించారు. ఏపీ జలవనరులశాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, నిపుణుల కమిటీ సభ్యులు, ఇంజినీర్లు సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామ వాలంటీర్ల నియామకానికి జీవో జారీ

కేటాయించడం జరుగుతుంది. కాగా.. ఎక్కడైతే జాబ్‌కు అప్లై చేసుకుంటారో సంబంధిత గ్రామ వాసిగా ఉండాలి. కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు.. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో పదవ తరగతి విద్యార్హత ఉంటే సరిపోతుంది.

జాబ్‌కు అర్హతలు.. పూర్తి వివరాలు ఇవీ...

18-35 వయసు లోపు వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం. దరఖాస్తు వెబ్‌సైట్: http://gramavolunteer.ap.gov.in. ఈనెల 24 నుంచి వచ్చే నెల 5వరకు దరఖాస్తుల స్వీకరణ. ఇంటర్వ్యూ పద్ధతిలో గ్రామ వాలంటీర్ల ఎంపిక. జులై 10వరకు స్క్రూటినీ, జులై 11 నుంచి 25 వరకు ఎంపిక. ఆగస్టు 1న గ్రామ వాలంటీర్ అభ్యర్థుల జాబితా ప్రకటన. ఆగస్టు 15నాటికి అమలులోకి గ్రామ వాలంటీర్ వ్యవస్థ

గ్రామ వాలంటీర్ల విధులు..

కాగా.. ఈ గ్రామ వాలంటీర్లు 50 కుటుంబాల పరిధిలో కులం, మతం, రాజకీయంతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేలా చేయాల్సి ఉంటుంది. అంతేకాదు.. వాలంటీర్లుగా నియమితులయ్యే వారు తమ పరిధిలో ఉండే కుటుంబాల నుంచి అందే వినతులు, వారి సమస్యలపై ఎప్పటికప్పుడు గ్రామ, వార్డు సచివాలయంతో పాటు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి పని చేయాలి. అర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడంలో, సంబంధిత సమస్య పరిష్కారంలో కీలకంగా వ్యవహరించాలి. వివిధ శాఖలకు అందే వినతుల పరిష్కారంలో ఆయా శాఖలకు సహాయకారిగా పనిచేయాలి.

# మాపై కోపంతో పోలవరం ఆపొద్దు

విషయాలను ప్రస్తావించారు. రూ.16వేల కోట్ల ప్రాజెక్టుని రూ.56వేల కోట్లకు తాము పెంచామన్న జగన్... పోలవరం అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించగలదా అని ప్రశ్నించారు. పీపీఏ ఆమోదించిన అంచనాలు ఎంత తగ్గిస్తారు.. ఎలా తగ్గిస్తారో తగ్గించి చూపాలని సవాల్ చేశారు. పోలవరం అంచనాలు తగ్గిస్తే తాము స్వాగతిస్తామన్నారు.

# బాబు ఊర్లో లేని సమయం చూసి..

నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా ఉండవల్లి సమీపంలోని కృష్ణా నది కరకట్టను ఆనుకొని ఉన్న ప్రజావేదికలో నిర్వహించాలని నిర్ణయించింది. ప్రజావేదిక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాస ప్రాంగణం పక్కనే ఉంది. ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజావేదిక భవనాన్ని వాడుకునేందుకు తనకు కేటాయించాలని కోరుతూ చంద్రబాబు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కొన్ని రోజుల కిందట లేఖ రాసిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయం వెలువడలేదు.

తాజాగా కలెక్టర్ల సదస్సును ప్రజావేదికలో నిర్వహించాలని నిర్ణయించడం చర్చనీయాంశమైంది. కలెక్టర్ల సదస్సు కోసం ఏర్పాట్లు చేయాలని గుంటూరు జిల్లా యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో శుక్రవారం సాధారణ పరిపాలనశాఖ అధికారులు, సీఆర్‌డీఏ అధికారులు, గుంటూరు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ తదితరులు ప్రజావేదిక భవనాన్ని పరిశీలించి తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ల సదస్సు ప్రజావేదికలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈక్రమంలో ప్రజా వేదిక భవనంలో చంద్రబాబు వ్యక్తిగత సామగ్రిని ప్రభుత్వ సిబ్బంది బయటపడేశారు. కనీస సమాచారం ఇవ్వకుండా సామాన్లు తీసుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెదేపా నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

కక్ష సాధింపు చర్యే: యనమల

ప్రజావేదికను సుమోటోగా స్వాధీనం చేసుకోవడం కక్షసాధింపు చర్యేనని మాజీమంత్రి, తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. కావాలనే ఈవిధంగా చేశారని స్పష్టమవుతోందన్నారు. ప్రజావేదిక ఇవ్వడం ఇష్టం లేకపోతే ప్రభుత్వం రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ.. ప్రజావేదిక చంద్రబాబు నివాసానికి అనుబంధంగా ఉంది. చంద్రబాబు సామగ్రి ఖాళీ చేసేటప్పుడు కనీస సమాచారం ఇవ్వాలి. ఉదయం 10గంటలకు మేము వచ్చే లోపే వస్తువులు ఆరుబయట పడేశారు అని తెలిపారు.

# ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా విజయసాయి రెడ్డి

ప్రభుత్వ హయాంలో కంభంపాటి రామ్మోహన్‌రావు రాష్ట్రం తరపున దిల్లీలో ప్రత్యేక ప్రతినిధిగా ఉన్న విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

# చర్చలు సఫలం.. జూడాల సమ్మె విరమణ

చేయాలని, కాంట్రాక్టు వైద్యుల నియామకాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు సమ్మెకు దిగారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. తమ డిమాండ్లకు సానుకూలంగా మంత్రి స్పందించడంతో సమ్మె విరమిస్తున్నట్టు జూడాలు ప్రకటించారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాలు



విశాఖపట్నం :విశాఖ, పోర్టు శృంగమణి పర్వతంపై వేంచేసిన.. శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవాల అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కల్యాణోత్సవాల్లో భాగంగా.. శనివారం శ్రీ వారి కల్యాణ విందు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీవారి కళ్యాణ విందు స్వీకరించేందుకు భక్త కోటి తరలివచ్చారు. విందు స్వీకరించినంతనే కోటి జన్మల పుణ్యఫలం లభించిందని భక్తులు పరవశించిపోయారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. అంతకుముందు భూదేవి సమేత శ్రీనివాసునికి పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారి బండారు ప్రసాద్ పర్యవేక్షించారు. సౌజన్య, శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ కొల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



27వ వార్డులో ఉన్న ఆర్‌బిఎం అప్పర్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశానికి ముఖ్య అతిథిగా వార్డు ఎక్స్ కార్పొరేటర్ సాయి పూజా ఫౌండేషన్ చైర్మన్ వానపల్లి రవికుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మహానదికి పునరుజ్జీవం

తొలకరి పలుకరించిన శుభదినాన.. ఇరుగు పొరుగు రాష్ట్రాల శుభాభినందనల మధ్య.. దేశ నీటిపారుదల పథకాలలోనే మణిమకుటమైనట్టి కాళేశ్వరం ప్రాజెక్టును అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించడం పరిపరివిధాల దేశ చరిత్రలోనే మహోజ్వల ఘట్టం. నదీనదాల నీరు సముద్రంలో కలిసిపోతున్నా, ఎడతెగని వ్యాజ్యాలతో పొద్దు పుచ్చే పాలకులు ఉన్న దేశంలో, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళస్థాయి, బహుళార్థ సాధక ప్రాజెక్టును ముచ్చటగా మూడేండ్లలోనే పూర్తి చేయ డం కేసీఆర్ సమర్థతకు, చిత్తశుద్ధికి నిదర్శనం. తెలంగాణ రాష్ట్రం అవతరించిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ తానే ఒక ఇంజినీర్‌గా మారి నీటి సమగ్ర వినియోగానికి ప్రాజెక్టుల రూపకల్పన చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఆ ప్రాజెక్టుల విశేషాలను ప్రజలకు అర్థమయ్యేరీతిలో ప్రజా ప్రతినిధుల సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇదంతా ప్రజలకు నిన్నమొన్నటి జ్ఞాపకంగా ఉన్నది. ఇంత తక్కువ వ్యవధిలో పల్లాన పారుతున్న జలాలను ఎత్తుకు తరలించి ఒక మహానదికి పునరుజ్జీవం కల్పిస్తారనేది అనూహ్యం. మహారాష్ట్ర పాలకులు ఏ మాత్రం అభ్యంతరం పెట్టకుండా వారిని మెప్పించి ఒప్పందం కుదుర్చుకోవడమూ కేసీఆర్ రాజనీతి చతురతకు నిదర్శనమే. ఈ ఒప్పందం ఆ తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు శరవేగంగా సాగింది. కాళేశ్వరం అంటే ఏదో ఒక సాధారణ ప్రాజెక్టు కాదు. దాదాపు ఇరువై ప్రాజెక్టుల సమాహారం. ఒక ఇంజినీరింగ్ అద్భుతం! కొండలను సైతం తొలిచి భారీ సొరంగాలను నిర్మించడం, ప్రపంచంలోనే అతిపెద్ద పంప్ హౌజ్‌ను భూగర్భంలో నెలకొల్పడం మొదలైనవి ప్రపంచాన్ని అబ్బురపరిచే ఆవిష్కరణలు.

గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించడం జల కలహాలున్న రాష్ట్రాలకు, దేశాలకు సౌహార్ద్ర సందేశంగా నిలుస్తుంది. మా ప్రజలకు ముంపు బాధ లేకుంటే చాలు, మీ వాటా మీరు వాడుకుంటే మాకే అభ్యంతరం లేదని మహారాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. కేసీఆర్ కూడా మహారాష్ట్ర ప్రజల మనోభావాలను గుర్తిస్తూ, వారికీ మేలు జరిగేవిధంగా ఎంతో సృజనాత్మకంగా ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో అడుగడుగునా మహారాష్ట్ర అందించిన తోడ్పాటు మరిచిపోలేనిది.

నాయకులు తలుచుకుంటే ప్రకృతి సంపదను, సాంకేతిక పరిజ్ఞానాన్ని మానవాళి సంక్షేమానికి చక్కగా ఉపయోగించవచ్చనడానికి కాళేశ్వర అద్భుతం తార్కాణంగా నిలుస్తుంది. కేసీఆర్ పదేపదే చెబుతున్నట్టు దేశవ్యాప్తంగా డెబ్బయి వేల టీఎంసీల నీళ్ళున్నాయి. వాటిని సామరస్యంగా పంచుకొని బీడు భూములకు మళ్ళించడం అసాధ్యమేమీ కాదు. కానీ ఇచ్చిపుచ్చుకునే ధోరణి లేకపోవడం వల్ల నిరంతరం కయ్యాలతో కాలం గడుపుతారు. ప్రాజెక్టులను ప్రారంభించినా దశాబ్దాలు గడిచినా పూర్తిచేయ రు. దేశంలో ఎటుచూసినా జలవివాదాలే. రావి- బియాస్‌పై పంజాబ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రా ల మధ్య ఎడతెగని గొడవలు. నర్మద జలాలకు సంబంధించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర మధ్య పంపకాలు తెగడం లేదు. కావేరీ జలాల వివాదం కేరళ, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి మధ్య రగులుతూనే ఉన్నది. మహాదాయి నదిపై కర్ణాటక, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాలకు వివాదం సాగుతున్నది. వీటిపై ట్రిబ్యునల్స్ వేసి కూడా దశాబ్దాలు గడిచిపోవడం మరీ ఆశ్చర్యకరం. కేంద్రంలో, వివాదపడుతున్న రాష్ట్రాలలో ఒకే పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ కనబరచక పోవడం నాయకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. కేసీఆర్ వంటి ఒక్క నాయకుడు మూడేండ్లలో ఒక భారీ ప్రాజెక్టును నిర్మించడం వల్ల దాదాపు 45 లక్షల ఎకరాలకు నీటి లభ్యత కలుగుతున్నది. రాష్ట్రానికంతటికీ మంచినీటి కష్టాలు తీరుతున్నాయి. హైదరాబాద్ నగర జనుల దాహం తీరుతుంది. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలలో నీళ్ళు నిండి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురిపుష్టం కాబోతున్నది. భూగర్భ జలమట్టం పెరిగిపోతుంది. పారిశ్రామిక అవసరాలు తీరుతాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దంలోనే సమస్యలను పరిష్కరించుకొని ప్రాజెక్టులను పూర్తి చేస్తే, ఇవాళ దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉండేది! గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించడం జల కలహాలున్న రాష్ట్రాల కు, దేశాలకు సౌహార్ద్ర సందేశంగా నిలుస్తుంది. మా ప్రజలకు ముంపు బాధ లేకుంటే చాలు, మీ

## దోమల నివారణకు కేకేస్ ఫైటర్

### ప్రారంభించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం : దోమల నివారణకు ఎటువంటి కెమికల్స్ పాయిజన్ లేని ఆయుర్వేదిక్ ప్రొడక్టు కేకేస్ ఫైటర్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన ప్రొడక్టు ను లాంఛనంగా ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దోమలు ఇతర క్రిమికీటకాలు నివారణ కోసం ఇప్పటివరకు కెమికల్స్తో కూడిన ప్రొడక్టులు వాడుతున్నామని, దీనివల్ల అనేకమంది అనారోగ్యానికి గురవుతున్నారని తెలియజేశారు. వీటన్నిటికీ భిన్నం గా తయ్యారైణ ఆయుర్వేదిక ప్రొడక్టు కేకేస్ ఫైటర్ వాడడం వల్ల ఎటువంటి అనారోగ్యం దరిచేరదు అన్నారు. మిస్ వైజాగ్ జి శోభన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పరిశోధనలు చేసి దోమలు, బొద్దింకల ను తరిమికొట్టేందుకు ప్రమాదకరమైన కెమికల్స్ లేకుండా ఆయుర్వేద జాతీశీఎబమీ కే కేస్ ఫైటర్ ను మార్కెట్లో కి విడుదల చేయడం అభినందనీయమన్నారు సంస్థ ఫౌండర్ పీ కిషోర్ మట్లాడుతూ ఈ ప్రొడక్టు ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తు(న్నమ(న్నారు అనేక ప్రయోగాలు అనంతరం యేటువన్టి హాని లేని ఉత్పత్తిని తమ సంస్త మర్కేట్ లో ఈ ప్రొడక్టు ను ప్రేవేశ పేట్టిన్దన్నరు.దోమలు కీటకాల భారిన పడకుండా ఉండేందుకు కే కే స్ ఫైటర్ వాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత ప్రసాద్, ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూటర్ జి ఎల్‌వంష్ర తది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ దాడిశెట్టి రాజాను కలిసిన చైర్మెన్ ఐవి రోహిత్



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మెన్ ఐవి.రోహిత్ శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దాడిశెట్టి.రాజాను మర్యాద పూర్వకముగా కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శ్రీ స్వామివారి శేష వస్త్రమును,ప్రసాదమును అందజేశారు.

## బడుగు బలహీన వర్గాల కు కేటాయించినా నివాస స్థలాల ను రెగ్యులర్ చెయ్యాలి

### *జై అనకాపల్లి సేన నాయకుడు కొణతాల సీతారాం*



అనకాపల్లి ...ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు కేటాయించి న నివాస స్థలాల ను రెగ్యులర్ చెయ్యాలని, లేని పక్షంలో వారికి పునరావాసం కల్పించాలని జై అనకాపల్లి సేన నాయకుడు కొణతాల సీతా రామ్ డిమాండ్ చేశారు. స్థానిక శారద నగర్ 14 వ వీధిలో కల్లుగీత కార్మికులు ఎ. సత్తిబాబు, అనసూయమ్మ లు నిర్మించుకుంటున్నా నివాస స్థలం పై ఆర్ అండ్ బి అధికారులు అభ్యంతరం తెలపడంతో పాటు ఆ స్థలం ఆర్ అండ్ బి కి చెందినది గా బోర్డు ఏర్పాటు చేయడం తో బాధితులు సీతా రామ్ ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులు బోర్డు పెట్టిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులు ఆయనకు స్థలానికి చెందిన అప్పటి టి డి పి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పట్టా ను చూపించారు. వాటిని పరిశీలించిన కొణతాల సీతారం మాట్లాడుతూ 1996 లో సర్వే నెంబర్ 597 / 1 లో ఒకటిన్నర సెంట్ భూమిని బడుగు బలహీన వర్గాలకు చెందిన గీత కార్మికులు ఐన ఏ. సత్తిబాబు, అనసూయమ్మ ల దంపతులకు ఇవ్వడం జరిగింది అని, వీరితో పాటు సర్వే నంబర్ 593/1,593/3 ల కూడా పట్టాలు ఇవ్వడం తో వీరంతా ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగించే వారని అన్నారు. అయితే 2017 జనవరి 14 న సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు ఇళ్లు కాలి పోవడంతో సర్వస్వం కోల్పోయారు అని తెలిపారు.. ఆ సమయంలో నే అప్పటి ఎమ్మెల్యే పీ లా గోవింద సత్య నారాయణ బాధితులకు 9,500 నష్ట పరిహారాన్ని కూడ అందించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అగ్నిప్రమాద బాధితులు 2018 లో గ ృహాలను నిర్మించుకున్నారని, అయితే సత్తిబాబు అనసూయ దంపతులు ఆర్థిక భారంతో నిర్మాణం చేపట్టలేక పోయారని, ఇటీవల కాలంలో షెడ్డు నిర్మాణం చేసుకునేందుకు సత్తిబాబు పూనుకోగా ఈ స్థలం ఆర్అండ్బి కి చెందినదిగా అధికారులు హుకుం జారీ చేస్తూ బోర్డులు ఏర్పాటు చేయడమే కాకుండా నిర్మించిన షెడ్డు ను తొలగించాలని హుకుం జారీ చేయడం దారుణమన్నారు. పేదల నివాసాల పట్ల ఆర్అండ్బీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమన్నారు. ఒకవేళ వీరు ఆర్అండ్బి స్థలాన్ని ఆక్రమిస్తే మిగిలిన వాళ్ళు అందరు కూడా ఆక్రమించినట్లు కదా అని ప్రశ్నించారు. ఒకవేళ నిజంగా ఆక్రమించినట్లు అయితే ముందుగా నిర్మాణాలు జరిగిన భవనాలు అన్నీ తొలగించి అప్పుడు ఈ నిర్మాణం పై కి రావాలని , పక్షపాత ధోరణి లో ఆర్అండ్బి శాఖ వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాను రెగ్యులరైజ్ చేయాలని లేనిపక్షంలో వీరికి పునరావాసాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్ సమస్యపై ద ృష్టి సారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని లేనిపక్షంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరు కొండ సురేష్, రాజేష్, స్థానికులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

### 'ధరిత్రి తల్లి భారతి

ధరిత్రి తల్లి భారతిన - పూసిన పువ్వులు స్త్రీజాతి<br>
కానుపునిచ్చి - తర తరాలకు ప్రేమను పెంచి<br>
భారతి పుడమికి హారతులిచ్చి<br>
హైందవ ధర్మం అన్ని మూలలు<br>
ఇటువంటి భారతదేశం<br>
నిలుపుకో సౌభాగ్యం<br>
పుణ్య ఫలం.<br>
కలిమికి కామాక్షి భారతదేశం<br>
పెట్టిన చేతులు పుణ్యం దేశం<br>
ఎన్నెన్నో యుగాలు చరిత భారతదేశం<br>
తెలుపుచున్నవి గ్రంధస్తం<br>
భద్రపరచు చున్నాము దస్తరం.<br>
మణిమానిక్యాలు అడవి తల్లి బిడ్డలు<br>
పోడుమీద పలు కష్టాలు యేరువాకతో<br>
మురిసిపోతున్నాము<br>
శ్రమజీవులు పుడమి సంపద

... కవితా రచన<br>
మజ్జి శ్యామసుందరరావు

## 30న ఎం.హెచ్.రావు జన్మదిన వేడుకలు



డాబాగార్డెన్స్ : ప్రముఖ సంఘసేవకుడు, కాపు సంఘాల నేత ఎం.హెచ్. హనుమంత రావు 80వ జన్మదిన వేడుకలను నగరంలోని ఆళ్వార్దాస్ కళాశాలల ఐ ఐఎమ్ ఇన్స్టిట్యూట్ లో ఘనంగా నిర్వహించ నున్నట్లు కాపు సంఘం నేత వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాపు సంఘం నేతలు మాట్లాడుతూ హనుమంతరావు వివిధ కంపెనీల్లో ఉన్నతమైన పదవిలో కొనసాగారని, శ్రీశైలంలోని ఓ పెద్ద భవంతిని నిర్మించి అన్ని వర్గాల ప్రజలకు ఉచిత వసతి, భోజనం కూడా కల్పించడంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. వివిధ సిమెంట్ ఫ్యాక్టరీ లో అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించేందుకు కృషి చేశారన్నారు. నగర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. అనంతరం కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కాపు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30లోగా ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లించండి

### వడ్డీ రాయితీ పొందండి

### జోన్ 23, 30వ తేదీ ఆదివారం కూడా చెల్లించవచ్చును

### - జివిఎంసి కమిషనర్ హరినారాయణ్

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నును 2019-20 మొదటి మరియు రెండవ అర్ధ సంవత్సరమునకు వడ్డీ లేకుండా జూన్ 30వ తేదీలోపు చెల్లించవచ్చునని కమిషనర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 23వ తేది ఆదివారం, 30వ తేదీ ఆదివారాలలో అన్ని జోన్లకు చెందిన సౌకర్యం కేంద్రాలు, ప్రధాన కార్యాలయంలోని సౌకర్యం కేంద్రాలు, మీసేవా కేంద్రాలు పన్నులు స్వీకరిస్తారు. కావున ప్రజలందరు సదరు విషయాన్ని గమనించి సకాలంలో పన్నులు చెల్లించి జి.వి.ఎం.సి. అభివృద్ధికి తోడ్పడవలసినదిగా ఆ ప్రకటనలో తెలిపారు.

### చెరువునుతలిపిస్తున్నరహదారి

పరవాడ: పరవాడ మండలము వాడచీపురుపల్లి పంచాయితీ పరిదీలో గల జిల్లాపరిషత్ హైస్కూల్ దగ్గరగల రహదారి వర్షంపడితే చెరువుగా మారిపోతుంది. నాయుడుపాలెం నుండి ముత్యాలమ్మపాలెం వెళ్ళేరహదారిలో చిన్నపాటి చినుకులుకే రహదారి అంతా గుంతలుగా ఏర్పిడి చెరువుగా మారుతుంది. దీనితో అటువైపు వెళ్ళే వాహనదార్లు ప్రమాదాలుకు గురు అవుతున్నారు. విద్యార్థులు, స్దానిక ప్రజలు తీవ్ర ఇబ్బందిలుకు గురుఅవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అదికార్లు స్పందించి రోడ్డుమీద గల గుంతలు పూడ్చలానీ స్దానిక ప్రజలు కోరుతున్నారు.

## ఫుడ్ రిపబ్లిక్ , సినీ వరల్డ్ ప్రారంభం



మదురవాడః ఫుడ్ రిపబ్లిక్ తన రెండవ స్టోర్ ను కొమ్మాదిలోని సినీ వరల్డ్ లో ప్రారంభించింది. ఆర్ ఎక్స్ 100 మూవీ ఫేమ్, సినీ నటి పాయల్ రాజ్ పుత్, విశాఖ ఎంపీ ఎమ్వీవీ సత్యనారాయణ లు స్టోర్ ను ప్రారంబించారు. సినీ నటి పాయల్ రాజ్ పుట్ ఫుడ్ రిపబ్లిక్ ను ప్రారంభించారు. బిగ్ బాస్ ఫేమ్ దీప్తి సునయన, యూట్యూబ్ స్టార్ షణ్ముక్ జస్వంత్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అతిధులంతా ఫుడ్ రిపబ్లిక్ లో ఏర్పాటైన వివిద బ్రాండ్ల ఫుడ్ స్టోర్ లను పరిశీలించారు. అనంతరం సిటీనటి పాయల్ రాజ్ పుట్ మాట్లాడుతూ విశాఖ పట్నం జిల్లాలో తన రెండవ స్టోర్ ను ప్రారంభించిన ఫుడ్ రిపబ్లిక్ నిర్వాహకులను అభినందించారు.

### *ఫుడ్ రిపబ్లిక్ గురించి..*

ఒకే చోట 10 రకాల బ్రాండెడ్ ఫుడ్ స్టోర్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యంత పాపులర్ అయిన ఫుడ్ రిపబ్లిక్ తన రెండవ స్టోర్ ను విశాఖ పట్నానికి ఆనుకొని వున్న కొమ్మాదిలోని సినీ వరల్డ్ లో ప్రారంభింది. 2017 ఆగస్టు నెలలో గాజువాకలో మొదటి ఫుడ్ రిపబ్లిక్ ప్రారంభమైంది. ఇడ్లీస్, ది థిక్ షేక్ ఫేక్టరీ, మెక్సికన్ చికెన్ పాపర్స్, గ్రిల్ సిటీ, చాప్ స్టిక్స్, రాజుగారి రుచులు, క్విక్ బైట్ ఫేక్టరీ, కుర్టోష్, చాక్లెట్ థియరీ, వంటి బ్రాండ్లతో ఫుడ్ రిపబ్లిక్ స్టోర్ లో అనేక రకాల రుచులు అందిస్తున్నారు. అలాగే పార్టీలు, ఫంక్షన్ల కోసం 30 మందితో మరో ప్రైవేట్ హాల్ సౌకర్యాన్ని కూడా ఫుడ్ రిపబ్లిక్ అందిస్తోంది.ఫ్యామిలీతో కలిసి మంచి ఫుడ్ కోసం బయటకు వచ్చే వారి కోసం ఫుడ్ రిపబ్లిక్ అన్ని రకాల రుచులను అందిస్తుందనడంలో సందేహం లేదు. టిఫిన్స్, బిర్యానీస్, ఐస్ క్రీమ్స్, చికెన్ ఐటెమ్స్, ఫాస్ట్ ఫుడ్స్ వంటి రకరకాల రుచులను ఒకే చోట అందించేలా ఫుడ్ రిపబ్లిక్ స్టోర్ ఏర్పాటైంది.

## మాట తప్పని నాయకులు జగన్

### *- అమ్మఒడి విద్యార్థులకు బంగారుబడి - ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి*



రావులపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టబోయే అమ్మఒడి కార్యక్రమం పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి వెదిరేశ్వరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేకాధికారి నాగమణి అధ్యక్షతన జరిగిన రాజన్న బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేగా ప్రమాణ సీకారం చేసి మొట్టమొదటిసారిగా వెదిరేశ్వరం గ్రామం విచ్చేసిన సందర్భముగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి అశేష జనావాహిని పూల వర్షంతో హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికి పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సరస్వతి అమ్మవార్కి పూజా కార్యక్రమం నిర్వహించి సరస్వతిదేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో నవరత్నాల హామీల్లో భాగంగా అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి రాజన్న బడిబాట కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బంగారుబాటలు వేస్తున్నామన్నారు. అలాగే నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పార్టీలకతీతంగా కలసి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. గతంలో రేషను బియ్యాన్ని రేషను డీలర్లకే అమ్మివేసే కార్యక్రమం ఉండేదని, ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి భారమైనప్పటికి ప్రజలు తినేవిధంగా సన్నబియ్యాన్ని ఇంటింటికి అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. దానిలో భాగంగానే దేశంలోనే మొట్టమొదటిగా మీ ఇంటికే మీ రేషన్, మీ ఇంటికే మీ ఫించన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం స్కూలు విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళే విధంగా ఉపాధ్యాయులు విద్యను అందించాలని సూచించారు. ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రామ నాయకులు రుద్రరాజు రమేష్ రాజు సమకూర్చిన నగదు బహుమతులను అందజేసి విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## పార్కులను పరిశీలించిన కలెక్టర్



విజయనగరం : స్థానిక నెహ్రూపార్కు, గాంధీ పార్కులను శనివారం జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్ పరిశీలించారు. అక్కడ నిర్వహణ, వసతులు సందర్శకులను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్‌క్రీడా మైదానంలో హుద్‌హుద్ తుపాను వల్ల ధ్వంసమైన ఇండోర్ ఆడిటోరియంను కూడా పరిశీలించారు. అక్కడ పునరుద్ధారణ పనులపై స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామికి వివరాంచారు. ఈ పర్యటనలోడిఎస్‌డిఓ శాంతి, కోచ్‌లు పాల్గొన్నారు.

## పెద్దాపురం కౌన్సిల్ మీటింగ్‌లో రగడ



పెద్దాపురం : పెద్దాపురం పురపాలక సంఘం సాధారణ సమావేశంలో 6వ అంశంపై శనివారం కౌన్సిల్‌లో రగడ రంగం సిద్ధమైంది. దీనిపై 24వవార్డు కౌన్సిలర్ పి.మృత్యుంజయరావు, డీసెంటు తెలియజేశారు. అజండాలో 6వ అంశంలో మాస్టర్ ప్లాన్ రోడ్డుకు చేర్చి, సుమారు 28 సెంట్ల భూమిని, మున్సిపల్ నిధులతో పార్కుగా నిర్మాణం చేయవలసినదిగాను, సదరు పార్కుకు కీర్తిశేషులు గౌరవ రాజవత్సవాయి, బుచ్చి సీతయమ్మ జగపతి బహుద్దర్ మహారాణి వారి పేరు మీదుగా అనగా 'మహారాణి పార్కు'గా నామకరణం చేయుటకు కౌన్సిల్ ఆమోదం కోరడమైనది. దీనిపై 24వవార్డు కౌన్సిలర్ మృత్యుంజయరావు ఆధ్వర్యంలో ఏడుగురు కౌన్సిల్ సభ్యులు, నిర్మాణంలో వున్న సదరు పార్కుకు బదులు, షాపింగ్ కాంప్లెక్స్ కట్టి, మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చమని కోరుతూ సమావేశంలో డిసెంట్ తెలియజేశారు. డిసెంట్ తెలియజేసిన వారిలో వి.గంగ (22వవార్డు), సిహెచ్. సూర్యకుమారి (19వవార్డు), ఎస్.అమీన (16వవార్డు), ఎ.వి.లక్ష్మి, గోకిన ప్రభాకరరావు, వి.రాజశేఖర్(7వవార్డు) సభ్యులు ఛైర్మన్ రాజా సూరిబాబురాజుకి అభ్యంతర పత్రం అందజేశారు.

దీనిపై ఛైర్మన్ రాజా సూరిబాబురాజు 'విజయభాను' రిపోర్టర్‌తో మాట్లాడుతూ గతంలోనే సదరు స్థలంలో పార్కు నిర్మాణానికి అంగీకరించడం జరిగినది, ఆ నేపథ్యంలోనే నిర్మాణం చాలావరకు పూర్తి అయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా వుందని అన్నారు. మాజీ మంత్రివర్యులు చినరాజప్ప అనుమతితో, పర్మీషన్ పొంది పార్కు నిర్మాణం జరుగుచున్నదని, ఆ స్థలం అన్యాక్రాంతం ఉండడానికి, ప్రజల సౌకర్యార్థం పార్కు నిర్మాణం చేయడం జరుగుచున్నదని ఛైర్మన్ తెలిపారు. సదరు విషయం కలెక్టర్‌కు తెలిపామని చెప్పారు.

ఈ విషయమై 24వవార్డు కౌన్సిలర్ మృత్యుంజయరావు మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రదేశాలలో వివిధ రకాల పార్కులు ఉన్నాయని, ప్రముఖ రహదారి ప్రక్కన గల 28 సెంట్లు స్థలంలో, షాపింగ్ కాంప్లెక్సు కట్టి మున్సిపాలిటీకి ఆదాయ వనరులు సమకూర్చాలన్న ఉద్దేశ్యంతోనే కౌన్సిల్ సమావేశంలో డిసెంటు తెలిపామని వివరణ తెలిపారు.

ఛైర్మన్ రాజా సూరిబాబురాజు అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సిల్ సమావేశంలో 61 అంశవాలను చర్చించారు. ఈ సమవేశానికి 28మంది కౌన్సిలర్లు - పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయ నిర్మాణానికి వితరణ

### రూ.5లక్షలు ఆర్థిక సహాయం

ఎచ్చెర్ల : ఎచ్చెర్ల మండలంలోని ఫరీదుపేట పంచాయతీలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రంథాలయ నిర్మాణానికి కొలతలు వేశారు. ఈ గ్రంథాలయ నిర్మాణానికి రూ.5 లక్షలు గ్రామానికి చెందిన విశ్రాంత డైట్ అధ్యాపకులు కొత్తకోట అప్పారావు తన భార్య రామలక్ష్మి పేర ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులతో భవనంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొత్తకోట అమ్మినాయుడు, మాజీ ఎంపీటీసీ పైడి ముఖలింగం, తెదేపా నాయకుడు పైడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు తాగునీటి కష్టాలు..!

- ఊట బావులతో మట్టి నీరే శరణ్యం
- కనీసం గిరిజనులు తాగునీటి కష్టాలు పట్టించుకోని అధికార యంత్రాంగం



దేవరాపల్లి : చింతలపూడి పంచాయతీ శివారు సమ్మెద గ్రామంలో గిరిజనుల త్రాగునీటి కష్టాలు అన్నీ ఇన్నీ కావు మా గ్రామానికి ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చిన అధికారులు వచ్చి వెళ్లడం తప్ప మా కష్టాలు పట్టించుకునే నాధులే కరువయ్యారు అంటూ గిరిజన ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా పడుతున్న చిటపట చినుకులకు శారదానదిలో నిర్మించిన ఊటబావులు పూర్తిగా శిథిలమై తద్వారా మట్టి నీరు తాగవలసి వస్తుందని పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియజేసినప్పటికీ మా గోడు విన్నవించుకో లేదు అంటూ గిరిజనులు వాపోతున్నారు.ఈ మట్టి నీరు త్రాగడం వలన తరచూ రోగాల బారిన పడవలసి వస్తుందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహావేశాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మా ఈ మంచినీటి కష్టాలను గట్టెక్కించాలంటు వారు.అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై ఆర్డబ్లుఎస్ ఎఇ ఎన్. నీలిమ, ను గిరిజన మంచినీటి కష్టాలపై ఆంధ్రావాయిస్ ప్రశ్నించగా గత ప్రభుత్వంలో నూతన ఊటబావులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినప్పటికీ నూతన ఊట బావులకు నిధులు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వంలో మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడుకు, ఈ విషయమై గిరిజనుల మంచినీటి కష్టాలను గురించి తెలియ జేయడం జరిగిందని త్వరలోనే ప్రతిపాదనలు తయారు చేసి పంపడం జరుగుతుందని గిరిజనుల త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు చర్యలు చేపడతామని ఆమె తెలియజేశారు.

## గిరిజన శాఖ మంత్రి పుష్ప శ్రీ వాణికి జన్మదిన శుభాకంక్షాలు తెలిపిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షులు బర్కత్ అలీ



కంచరపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి పుష్ప శ్రీ వాణి కి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ మైనార్టీ విభాగం అధ్యక్షులు బర్కత్ అలీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ మేరకు విశాఖ వైసీపీ నగర కార్యలయంలో ఆమెను కలసి పుష్ప గుచ్చాలను అందజేశారు. ఆయన వెంట బొహరా ముస్లిం కమిటీ నాయుకులు ముస్తఫా. మూర్తుజా. మరియు పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## లింకింగ్ ఛానల్ పంప్ హౌస్ పరిశీలించిన మంత్రి మల్లాడి



యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో ఉన్న సొసైటీ దళిత రైతులకు మూడు పంటలు పండించుకునేందుకు 25 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన లింక్ ఛానల్ పంప్ హౌస్ శనివారం ఉదయం పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలన అధికారి శివరాజ్ మీనాలు పరిశీలించారు. పిల్లంక నుండి అరటికాయ లంక పంపు చివరకు అందవలసిన 27 క్యూసిక్స్ ల వాటర్ కెనాల్ నుండి వాటర్ పంపుకి అంతగా అందక పోవడంతో సంబంధిత ప్రజా పనుల శాఖ అధికారులతో ఆయన చర్చించారు పంప్ హౌస్ కి పూర్తిగా వాటర్ దానికి అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు రైతులకు మూడు పంటలు ఈ పంప్ హౌస్ నుండి వచ్చే వాటర్ ఎంతో అవసరమని తక్షణమే దీనికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు ఆంధ్ర ప్రాంత రైతులకు పిల్లంక నుండి అరటికాయ లంక వరకు వచ్చే ఫ్రెంచ్ లింకింగ్ ఛానల్ నుండి పూర్తిగా 27 క్యు సిక్స్ వాటర్ వచ్చే విధంగా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

దీనికి సంబంధించి ధవలేశ్వరం ఇరిగేషన్ అధికారులు స్థానిక ఇరిగేషన్ అధికారులతో ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఈ ఈ రాందాస్ జేఇలు హుస్సేన్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సత్యవతమ్మకు ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు



పరవాడ : భీశెట్టి సత్యవతి ఎంపిగా ప్రమాణస్వీకారం చేసి తొలి సారిగా విశాఖపట్నం విచ్చేశారు. ఈమెకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భగవాన్ జయరామ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు శరగడం చిన అప్పలనాయుడు, వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సబ్బవరపు నారాయణమూర్తి తదితరులు కలిసి ఘనస్వాగతం పలికారు.

### సెయింట్ పీటర్స్ హైస్కూల్ విద్యార్థులకు

## ప్రోత్సాహక బహుమతులు అందజేత



విశాఖపట్నం : సెయింట్ పీటర్స్ హైస్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థులు 1984-85 బ్యాచ్ ఏర్పాటు చేసిన ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, ఏసిబి డీఎస్‌పి రామకృష్ణ ప్రసాదు హాజరయి పిల్లల మనోభావాలు, వారి నైపుణ్యం, క్రమశిక్షణ, ప్రస్తుతం ఉన్న సమాజం, తల్లిదండ్రుల బాధ్యత మీద పిల్లలకు అవగాహన కల్పించి రాబోయే 2019-20 సం॥లో 10వతరగతిలో 10/10 గ్రేడ్ సాధించాలి అంటే ఇప్పటినుండే చదువును ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థుల అధ్యక్షులు దాసరి శివకుమార్‌రెడ్డి, ఏయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్, గంటా గోపాలకృష్ణ, కమల్, కృష్ణకుమార్, వై.శ్రీనువాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు అప్పలనాయుడు, ఫాదర్ పాల్గొన్నారు. అనంతరం గంటా పైడితల్లి, వరలక్ష్మి మెమోరియల్ నుండి పదవతరగతి 10/10 వచ్చిన విద్యార్థులకు రూ.2000లు చొప్పున ఇద్దరు పిల్లలకు ప్రోత్సాహక బహుమతి అందించి, రాబోయే విద్యాసం॥లో 2019-20 ఎక్కువమంది విద్యార్థులు 10/10 తెచ్చుకొని మన పాఠశాల పేరు ప్రతిష్టలను పెంపొందించాలని అధ్యక్షులు డి.శివకుమార్‌రెడ్డి (బుల్లిరెడ్డి) తెలిపారు.

## రేపిస్ట్‌లను కఠినంగా శిక్షించాలి

భీమునిపట్నం : చిన్నారులు, మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలకు పాల్పడే నిందితులను కఠినంగా శిక్షించాలని ,అలాగే చట్టాలను కఠిన తరం చేయాలని భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంటా నూకరాజు డిమాండ్ చేశారు. స్థానిక గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి తొమ్మిది నెలల చిన్నారిపై పశువులా ప్రవర్తించిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టాలను కఠినతరం చేయాలని అన్నారు. అనంతరం తెదేపా నుండి విడిచి బీజేపీ లో చేరిన రాజ్యసభ సబ్యుల విషయాన్ని ప్రస్థానిస్తూ టీడీపీ కి ఇలాంటివి కొత్తేమీ కాదని, తేదేపా కి క్రమశిక్షణ కేడర్ కలిగి ఉందని ఎంతమంది తెదేపా నుండి వీడినా నష్టమేమీ లేదని, నిత్యం క్రొత్త నాయకులు తయారు చేయడంలో తెలుగుదేశం ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెలలోపే పన్నులు చెల్లించండి

భీమునిపట్నం : భీమిలి జోన్ పరిధిలో ఈ నెలాఖరులోగా పన్నులు చెల్లించినట్లయిన ఎటువంటి వడ్డీ ఉండదనీ భీమిలి జోనల్ కమిషనర్ సి.హెచ్ గోవిందరావు తెలిపారు. 2019-20 సంవత్సరంనకు గాను జివిఎంసి భీమిలి జోనల్ పరిధిలో ఆస్థి పన్ను, ఖాళీస్థలాల పన్ను,కొళాయి పన్నులు చెల్లింపుదారులు ఈ నెలాఖరులోగా కట్టినట్లయితే ఎటువంటి వడ్డీ ఉండదని తెలిపారు. జూలై ఒకటి నుండి 2 శాతం వడ్డీతో కట్టాలని తెలిపారు.

### అవగాహన తోనే

## క్షయవ్యాధి నిర్మూలన




భీమునిపట్నం : ప్రతీ నెల మూడవ శుక్రవారం యాంటీ టి.బి డే సందర్భంగా స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపరింటెండెంట్ డాక్టర్ దిద్దె. సిద్దార్థ్ కుమార్ ఆధ్వర్యంలో యాంటీ టి.బి డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్దార్థ కుమార్ మాట్లాడుతూ టి.బి ఏవిధంగా వస్తుంది, దానిని ఎలా నివారించాలో తెలిపారు. పోషకాహారం,క్షయ వ్యాధికి తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నియామకం



విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ 15వవార్డు జివియంసి స్కూల్ పక్కన ఎస్‌సి కాలనీ యందు ప్రముఖ ఎస్‌సి నాయకుడు గంట్యాడ శంకర్ రావు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్, ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, క్రిస్టియన్ మైనార్టీస్ వెల్ఫేర్/డెవలప్‌మెంట్ అసోసియేషన్‌గా ఏర్పడి నూతన కార్యవర్గం నియామకం జరిగింది. రాక్మ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సినీ నిర్మాత పేదల పాటి పెన్నిధి బలగ ప్రకాష్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబరు బైపా అరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులుగా గంట్యాడ శంకర్, ఎం.విజయ్, అమీర్ భాష, గాలి పార్వతి, గెడ్డపు రమణ, పర్రి వరదరాజు, రాష్ట్ర కార్యదర్శులుగా దొండపాటి, కిస్టఫర్ వన్నల చిట్టిరాణి, కోనాడ తిరుపతిరావు, టి.సూరిరాములు, ఎం.డి.అబ్దుల్ అనిఫ్‌లను , రాష్ట్ర మహిళా ప్రతినిధులుగా పర్రి శ్రీదేవి, మహంతి హరిదేవి, దాడి రామలక్ష్మి, నిమ్మకాయల ప్రేమజ్యోతి, దేవరపల్లి దుర్గా, మన్నం లక్ష్మిపూజ, కుప్పిలి దుర్గ, కోశాధికారులుగా జి.ఎస్.ప్రకాష్, జి.శాంతికుమారి, రాష్ట్ర కల్చరల్ కార్యదర్శిగా బొబ్బాది అప్పారావు, ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బచ్చ లక్ష్మణరావు, కంపర లక్ష్మి, జి.జగదీష్, ఉదయ గౌరీ, కండెల రాజు, చెవ్వేటి ప్రశాంత్‌కుమార్, కె.సువర్ణ, ఎ.నాగరాజు, ఎం.శ్రీను, పి.కిషోర్, జి.సరిత, జి.ధనలక్ష్మిలను నియమించడం జరిగింది.

## క్రీడలతోనే ఉజ్వల భవిత

### ధర్మాన కృష్ణదాస్‌ల



శ్రీకాకుళం : క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ సహకార మవుతుందని రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఒలింపిక్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక మానసిక ఉల్లాసం క్రీడలతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులూ తమ పిల్లలను క్రీడలపై మక్కువ పెంచుకొనే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం స్వామివారి ప్రాకారసేవ అత్యంత ఘనంగా జరి గింది.ఉదయం 8 గం.లకు స్వామి,అమ్మవార్లను పల్లకిలో ఉంచి స్వామివారి ఆలయం ప్రధాన రాజగోపురం చుట్టూ భక్తుల గోవిందనామాల మధ్య ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,ఏసి ఈరంకి.జగన్నాధరావు,ఛైర్మెన్ ఐ.వి.రోహిత్, సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లంకెలపాలెంలో దాహం కేకలు

## పట్టించుకోని అదికారులు



పరవాడ : యాభై అరోవవార్డు లంకెలపాలెంలో గత మూడు రోజల నుంచి విధి కొలయిలు రాక ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదికార్లుకు ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడము లేదు స్ధానిక ప్రజలు అంటున్నారు.

ఇప్పటికైనా సంభందిత అదికార్లు స్పందించి విదికోలయిలు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలనీ పలువురుకోరుతున్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ వారి ఆలయ శిఖర ప్రతిష్ఠా కార్యక్రమాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో కొండ దిగువన తొలి పావంచాల వద్ద కొలువైయున్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శిఖర ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం 9 గంటల నుండి విఘ్నేశ్వర పూజ,దీక్షా వస్త్రధారణ,దీక్షా కంకణధారణ మరియు అమ్మవారికి సంబంధించిన మూల మంత్రాలతో కలశారాధన, మండపారాధన, జపములు, శిఖరములకు అధివాసములు,వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. నేడు (ఆదివారం) ఉదయం10.55 ని.లకు కళాన్యాసము, శిఖర ప్రతిష్ట కార్యక్రమం జరుగును.

కావున యావన్మంది భక్తులు, గ్రామస్తులు శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్ధ,ప్రసాదములు స్వీకరించవలసినదిగా ఆలయ చైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో ఎం.వి.సురేష్ బాబు కోరారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, పురోహితులు, వేద పండితులు పాల్గొన్నారు.

### శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో

# కౌమారుల అవగాహన సదస్సు



విశాఖపట్నం : యూనిసెఫ్ - ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కౌమార బాలబాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల క్యాంపస్ లో కౌమారుల అవగాహన సదస్సు జరిగింది. యూనిసెఫ్ లో శిక్షణ పొందిన 10 మంది పీర్ లీడర్స్, బాలబాలికలకు వివిధ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. మొత్తం ఈ శిబిరంలో 200 మంది కౌమారులు వివిధ అంశాలపై శిక్షణ పొందారు. బాల్య వివాహాలు, బాలల హక్కులు, ఆరోగ్యం, పరిసరాల శుభ్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, మూఢ నమ్మకాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల సెక్రటరీ కర్స్పండెంట్ టి.అర్.ఎస్. వర్మ, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్‌రావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ వెంకటేష్,ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. డా ఎస్. శ్రీనివాస్ రావు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన ఉద్యమానికి స్ఫూర్తి రెయిన్ బో హాస్పిటల్



శ్రీకాకుళం: మహోన్నత ఆశయంతో జిల్లా కలెక్టర్ చేపట్టిన రక్తదాన ఉద్యమానికి రెయిన్ బో ఆసుపత్రి యాజమాన్యం ఊపిరిపోసింది . 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 300కు పైగా రక్తదాతల అందించింది . శ్రీకాకుళం నగరం స్థానిక డే అండ్ నైట్ జంక్షన్ వద్ద గల రెయిన్బో హాస్పిటల్ ఐదో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు రైయిన్ బో ఆసుపత్రి యాజమాన్యం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసింది . జిల్లా రిమ్స్ బ్లడ్ బ్యాంక్, జిల్లా రెడ్క్రాస్ ,న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రక్త ఉద్యమానికి చాలా మంది అకుంఠిత దీక్షతో సహకరిస్తున్నారని అన్నారు. రెయిన్బో హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. హాస్పిటల్ అధినేత ,ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ మూల వెంకట్రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన రెయిన్ బో హాస్పిటల్ నేటినుండి ఏ1 హాస్పిటల్ గా మార్చబడినది అని తెలిపారు . జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హనుమంత అనిల్ కుమార్ మాట్లాడుతూ రక్తదానం పట్ల భయాందోళనలు మానాలని పిలుపునిచ్చారు. రిమ్స్ ,రెడ్క్రాస్ వాలంటీర్లు ,మెడికల్ రిప్రజెంటేటివ్స్ ,యువత రక్త దానం చేశారు. వీరందరికీ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్రావు, స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ గురుగుబెల్లి ప్రమీల, ఎముకలు కీళ్ళు వెన్నెముక కండరాలు శాస్త్ర వైద్య నిపుణులు డాక్టర్ సంజీవ్ కుమార్, ఇఎన్టి స్పెషలిస్ట్ డాక్టర్ చక్క నారాయణరావు, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ బోర మురళీధర్ ,డాక్టర్ పి జి నాయుడు, బిర్లంగి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు పిల్లలకు

## బుక్స్, పెన్నులు అందజేత



భీమునిపట్నం : భీమిలి మండలం జి. తాళ్ళవలస లో గల మన కుటుంబం ఛారిటబుల్ ట్రస్టు అనాధ బాలల సంరక్షణ కేంద్రం పిల్లల మధ్య ఎస్‌విఎల్‌ఎన్ డిగ్రీ కాలేజి రెండవ సంవత్సరం బి ఎస్ సి విద్యార్థులు ఫీల్డ్ ఏరియా వర్క్ నిమిత్తం వారితో రోజు అంతా ఆనందంతో మేము చేసే సేవా కార్యక్రమాలకు మేము సైతం అంటూ వారు మన సేవలను ఫౌండర్ ఎన్.ఏ.రెడ్డికి ఏరియా ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారికి బుక్స్ , పెన్నులు అందజేసి వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ సేవలను కొనియాడారు. మీ సేవలలో మేము కూడా పాల్గొంటాం అని కాలేజ్ విద్యార్థులు మాట ఇచ్చారు.



*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు పాముల పుష్ప వాణి జన్మదినం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ ఉప ముఖ్యమంత్రి దంపతులకు ఒక మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.*

## 49వ వార్డులో ఘనంగా మలేరియా మాసోత్సవాలు



ములగాడ: జీవీఎంసీ 49వ పరిధిలో మల్కాపురం ప్రధాన రహదారి వద్ద నుండి పలు వీధుల్లో మలేరియా నివారణ అవగాహన ర్యాలీని శనివారం అధికారులు మరియు సిబ్బందితో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా మలేరియా అధికారులు మాట్లాడుతూ స్థానిక ప్రజలందరూ మలేరియా వ్యాధిపై పూర్తి అవగాహన తెలుసుకోవాలని వీటి నివారణకు ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఈ ప్రాంత వాసులు తమ తమ పరిసర ప్రాంతాలు సుభ్రత పాటించాలని కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ సంచులు నిల్వ ఉంచరాదని తడి పొడి చెత్తను పారిశుధ్య సిబ్బందికి యధావిధిగా ఇవ్వాలని ముఖ్యంగా చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి జ్వరం వచ్చినవెంటనే దగ్గర ఉన్న వైద్యులను సంప్రదించాలని స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 49 వ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్ 5 వార్డుల మలేరియా సూపర్ వైజర్ నూనెల శ్రీనివాస్ యాదవ్ ఆశామిత్ర త్రివేణి లో మలేరియా సిబ్బంది పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# కరుణించిన ఋతుపవనాలు





మాడుగుల : శనివారం ఉదయం 11గ0, ను0చి సాయంత్ర0 3గ0, ల వరకు యధావిధిగా వర్షం పడటం వలన రైతులు ఆనందాన్ని కైవశం చేసుకునారు. ఈ ఏడాది ఋతుపవనాలు జోరుగా రావడంతో వరి నాటులకు మడులను సిద్ధం చేసుకున్న రైతులు.

### నవీన విద్యా విధానం పై రౌండ్‌టేబుల్ సమావేశం



విశాఖపట్నం: డా లంకపల్లి బుల్లయ్య కళాశాల , విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ద్వారకా నగరం లో ఉన్న విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ ఏసి సెమినార్ హాల్లో ఉదయం 10-30 గంటలకు ఆచార్య కస్తూరి రంగన్ సమాఖ్య వారు ప్రతిపాదించిన నవీన విద్యా విధానం పై విద్యా రంగంలో ఉన్న మేధావుల తో ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయబడిన మేధావుల సదస్సులో సిడార్ సంస్థ అధ్యక్షులు ఆచార్య కె సి రెడ్డి మాట్లాడుతూ విద్యావిధానం కేవలం ఉన్నత విద్యకు పరిశోధన లకు మాత్రమే పరిమితం కాకుండా దూరవిద్య యందు, వయోజన విద్య కోసం కేంద్రీకృతమై ఉండాలని, కస్తూరి రంగన్ సమాఖ్య ప్రతిపాదించిన నవీన విద్యా విధానం లో కరిక్యులర్,కో-కరిక్యులర్ మరియు ఎక్స్ట్రాకరిక్యులర్ విద్యలో విశిష్టమైన సాంప్రదాయ బద్ధంగా విశ్లేషణ చేసారని వారి హర్షాన్ని తెలిపారు.

ఆచార్య ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, తగిన విలువలు లేని విద్యా సంస్థలు నిధులలేమి, స్వయం నియంత్రణ పద్ధతులు లేకపోవడం వల్ల సమగ్ర కార్యాచరణ కోసం కృషి చేయడంలో వైఫల్యం చెందడం విచారకరం అని చెప్పారు.

ఆచార్య బాల మోహన్ దాస్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, కళాశాలల విస్తృత స్థాయిలో పెరగడంవలన మిక్కిలి ప్రమాదం ఉందని, అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆచార్య సత్యనారాయణ మాట్లాడుతూ, కొన్ని స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ లుగా అభివృద్ధి చేయాలని కోరారు.

ఆచార్య రామకృష్ణారావు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య లో మార్పు ఏర్పాట్లు చేయాలని కోరారు.

ఆచార్య కె.రామమోహనరావు మాట్లాడుతూ, ప్రాచీన విద్యా విధానం దిశగా కస్తూరి రంగన్ సమాఖ్య వారు ప్రతిపాదించిన నవీన విద్యా విధానం ఖచ్చితంగా అమలుచేయడానికి ప్రయత్నం చేయాలని, రాష్ట్రం లోగల వివిధ విశ్వవిద్యాలయాల లో బోధకుల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని, ఉన్నతవిద్య ఒక ప్రత్యేక స్థానం పొందేందుకు వీలుగా సంస్కరణలు అమలు చేయాలని కోరారు.

# 'మినీ ఇండియా'గా మారిన గీతం వర్సిటీ

- కాశ్మీర్ నుంచి ఇండియా వరకూ అందరు విద్యార్థులకూ ప్రవేశం
- గీతం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం



సాగర్‌నగర్: దేశంలోని ప్రముఖ డీమ్డ్ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా పేరొంది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గ్రేడెట్'1' అటానమీ విద్యా సంస్థగా గుర్తింపు పొందిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల రాకతో 'మినీఇండియా' ను తలపిస్తోంది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతో పాటు ఒడిస్సా, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, ఢిల్లీ, మణిపూర్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మశీ, ఎంబిఎ, ఎమ్మెసీ,లా, నర్సింగ్ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి చూపారు. గీతం విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ద్వారా రెండు వేల మందికి పైగా విద్యార్థులు, ఇంజనీరింగ్ కోర్సులలో చేరగా జాతీయ స్థాయిలో జరిగే క్యాట్, క్లాట్, నాటా (ఆర్కిటెక్చర్ ప్రవేశ పరీక్ష) ల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు ప్రవేశం పొందారు.

గీతం డీమ్డ్‌విశ్వవిద్యాలయంలో ప్రవేశ పొందాలంటే లోకల్, నాన్‌లోకల్ కేటగిరీ అంటూ నిబంధనలు లేకపోవడంతో సెంట్రల్ యూనివర్సిటీలలో మాదిరి కాశ్మీర్ నుంచి అండమాన్ వరుకు విద్యార్థులకు ప్రవేశం కల్పించే వెసులుబాటు ఉంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి పిల్లలను యూజి, పిజి కోర్సులలో చేర్పించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వరంగా మారింది. 'నీట్' ప్రవేశ పరీక్ష ద్వారా అఖిలభారత స్థాయిలో డైరక్టర్ జనరల్ హెల్త్ సైన్సస్(డిజిహెచ్ఎస్) ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ ప్రవేశాలు జరుగనుండటంతో ఇతర రాష్ట్రాల విద్యార్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గీతం విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం తెలిపారు.

పచ్చని వాతావరణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విస్తరించిన గీతం ప్రాంగణాన్ని చూసి తల్లితండ్రులు ముగ్ధులవుతున్నారు. ప్రాంగణ నియామకాలతో గీతంకు గల రికార్డు ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరగడానికి కారణమవుతోంది. భారతదేశం నుంచే కాక ఆఫ్ఘనిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు చెందిన దాదాపు వంద మందికి పైగా విద్యార్థులు గీతం లో విద్యాభ్యాసం చేస్తున్నారు. వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఒకేచోట కలవడం భావప్రకటనా సామర్థ్యాన్ని కూడా పెంచుతుదని విద్యార్థి వ్యవహారాల విభాగం సంయుక్త డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు.



# ఏపీఈపీడీసీఎల్ సీఎండీగా నాగలక్ష్మీ నియామకం



విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ నూతన సీఎండీగా ఎస్. నాగలక్ష్మి (ఐఎఎస్)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నాగలక్ష్మి 2012 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారిణి . బిటెక్ పూర్తి చేసిన అనంతరం బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం పూర్తి చేశారు.

విజయవాడ సబ్‌కలెక్టర్‌గా 2014 నుండి 2015 వరకు పని చేశారు.

అనంతరం గుంటూరు మునిసిపల్ కమిషనర్‌గా 2015 నుంచి 2017 వరకు పని చేసి అనంతరం ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా 2017 నుండి ఇప్పటి వరకు పని చేస్తున్నారు. వృత్తిలో పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కూడిన పనితనంతో పలువురి ప్రశంసలను అందుకున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించనున్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిత

## చదువుతోపాటు క్రీడలకూ ప్రాధాన్యమివ్వాలి ధర్మాన కృష్ణదాస్




బలగ: క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ సహకారమవుతుందని రాష్ట్ర రహదారుల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఒలింపిక్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక మానసిక ఉల్లాసం క్రీడలతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతీ ఒక్క తల్లిదండ్రులూ తమ పిల్లలను క్రీడలపై మక్కువ పెంచుకొనే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. తొలుత స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద క్రీడా జ్యోతిని వెలిగించి పాలకొండ రోడ్డు మీదుగా ఏడు రోడ్ల కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ పురపాలక మైదానంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్, ఒలింపిక్ సంఘం కార్యదర్శి చంద్రరావు, డీఈవో సాయిరాం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానంతరం మంత్రిని ఒలింపిక్ అసోషియేషన్ సంఘం సభ్యులు సన్మానించారు.

# డ్వాక్రా మహిళల రుణం తీర్చుకుంటాం

## ఎమ్మెల్యే కన్నబాబు



అచ్యుతాపురం : మహిళా శక్తితో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసిన రుణం డ్వాక్రా మహిళలకు రుణమాఫీతో తీర్చుకుంటామని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గల వైఎస్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన మహిళా సంఘాల సమావేశంలో కన్నబాబు రాజు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా మమ్మల్ని ఎన్నుకొన్న ప్రజల రుణం తీర్చుకుంటానని, నిరంతరం ప్రజాసేవకే తన సమయాన్ని వెచ్చిస్తానని అన్నారు. యలమంచిలి తన వంతు కృషి చేస్తానని, అలాగే యలమంచిలి పట్నంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని, త్రాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని, మహిళా రుణాలను ఎన్నికల దగ్గర నుండి ఎంత రుణం ఉంటే అంత నాలుగు విడతలుగా మాఫీ చేసేందుకు ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని, ప్రతినెల కట్టి వాయిదాలు సక్రమంగా కట్టిన వారందరికీ ఈ రుణమాఫీలు వర్తిస్తాయని క్రమం తప్పకుండా కట్టాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బొదెపు గోవిందు, కస్పా రవికుమార్, బెజవాడ నాగేశ్వరరావు, దాసరి కుమార్, కొఠారు కొండబాబు, మడగల సత్యనారాయణ, నరసింహమూర్తి, రావి సతీష్, మున్సిపల్ కమిషనర్ సింహాచలం, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# 2024లో విజయం మాదే: నాగబాబు



హైదరాబాద్: ఏపీలో 2024 శాసనసభ ఎన్నికల్లో జనసేనదే విజయమని ప్రముఖ సినీనటుడు, ఆ పార్టీ నేత నాగబాబు అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, అవి ఓ నాణేనికి ఇరువైపులా ఉన్న బొమ్మాబొరుసులాంటివని చెప్పారు. గెలిచినంత మాత్రాన గొప్పవారేమీ కాదని.. ఓడిన వారు చేతకాని వారూ కాదన్నారు. తన యూ ట్యూబ్ ఛానల్‌లో పలువురు అభిమానులు అడిగిన ప్రశ్నలకు నాగబాబు సమాధానాలిచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైకాపా గెలవడానికి తెదేపాపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత, జగన్‌పై ఉన్న సానుభూతే కారణమని నాగబాబు అభిప్రాయపడ్డారు. ఈ సారి జగన్‌కు ఒక ఛాన్స్ ఇద్దామనే వాదన కూడా ప్రజల్లోకి బలంగా వెళ్లిందన్నారు. ఒకవేళ జనసేన పార్టీకి ఓటు వేసినా, ప్రభుత్వం ఏర్పాటు చేయలేదనే ఉద్దేశంతోనే ప్రజలు ఆ పార్టీకి ఓటు వేయలేదని, 2024 ఎన్నికల్లో మాత్రం కచ్చితంగా జనసేన విజయభేరి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# అట్టహాసంగా వైసీపీ విజయోత్సవ ర్యాలీ





అనకాపల్లి ...వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాడి వీరభద్రరావు పరివేక్షణలో దాడి రత్నాకర్ దాడి జయవీర్ ఆద్వర్యంలో అనకాపల్లి పట్టణంలో వైసీపీ విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ హాజరు కాగా, వైసీపీ శ్రేణులు వారికి ఘనంగా స్వాగతం పలికారు తదుపరి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై పట్టణ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగున ప్రజలు ఎంపీ సత్యవతికి, ఎమ్మెల్యే అమర్ నాద్‌కి జననీరాజనం అందించారు. ఇదిలా ఉండగా ఈవిజయోత్సవ ర్యాలీ వైసీపీ కార్యకర్తల్లో మంచి ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, మండల అధ్యక్షులు గొర్లి సూరిబాబు, పట్టణ అధికార ప్రతినిధి, ఆళ్ల నాగేశ్వరరావు, కొణతాల మురళీ, సూరిశెట్టి రమణఅప్పారావు, కోరిబిల్లి పరి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి ధ్యేయంగా కృషి : ఎమ్మెల్యే వీరభద్రస్వామి

విజయనగరం :పట్టణాన్ని సుందరీకరణ చేయండంలో ఏ అవాంతరాలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించగలనని, అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్‌కు స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరబధ్రస్వామి పట్టణ ప్రణాళికను తెలియజేస్తూ హామీ ఇచ్చారు. వచ్చే ఆరు నెలల్లో పట్టణాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, విద్యుత్, టూరిజం, మున్సిపల్ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు కలెక్టర్‌ను కోరారు. మంచినీటి సమస్యను పరిష్కరించడం, రోడ్ల వెడల్పు, నూతన డ్రైనేజీల నిర్మాణం మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలను ప్రణాళికను కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఇ విజయశ్రీ, విద్యుత్ శాఖ ఎస్.ఇ విష్ణు, జిల్లా టూరిజం అధికారి సి.ఎన్.వి. లక్ష్మీనారాయణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# నటుడికి ఇమేజ్ ఓ శాపం!

2016లో మల్లేశంగారికి పద్మశ్రీ పురస్కారం వచ్చినప్పుడు ఇలాంటి గొప్పవాళ్ల కథలు చెప్పాలని తరుణ్ భాస్కర్, నేను అనుకున్నాం. అది ఇప్పటికి కుదరింది అన్నారు ప్రియదర్శి. ఆయన నటించిన తాజా చిత్రం మల్లేశం. పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం జీవితం ఆధారంగా రాజ్ ఆర్ తెరకెక్కించిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ప్రియదర్శి గురువారం హైదరాబాద్‌లో పాత్రికేయులతో ముచ్చటించారు.

**రాజ్ నన్ను నమ్మారు..**

చింతకింది మల్లేశం పాత్రను నేను చేయగలనా? అనే నమ్మకం నాకు లేదు. కానీ రాజ్ నేను చేయగలనని నన్ను నమ్మి స్క్రిప్ట్ చదవమన్నాడు. స్క్రిప్ట్ చదివిన తరువాత అద్భుతంగా అనిపించింది. నన్ను కేవలం హీరో స్నేహితుడిగా, హాస్య నటుడిగానే కాకుండా ఇలాంటి పాత్రల్లోనూ ప్రేక్షకులు చూస్తారనే నమ్మకం ఏర్పడింది. ఆ తరువాత ఈ పాత్రని ఎలా చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని దర్శకుడు రాజ్, నేను చర్చించుకున్నాం.

**ఓ సవాల్‌గా తీసుకున్నాను..**

ఈ పాత్ర చేయాలని నిర్ణయించుకున్నాక ఇమేజ్ గురించి అసలు ఆలోచించలేదు. నా దృష్టిలో ఒక నటుడికి ఇమేజ్ అనేది శాపం లాంటిది. ఇండస్ట్రీలో ఒక పాత్రలో సక్సెస్ అయితే చుట్టూ ఓ ఇమేజ్ ఏర్పాటవుతుంది. దీనికి నేను ఎప్పుడూ భిన్నంగా వెళ్లాలనే ఆలోచించాను. నటీనటుల్ని ఒకే చట్రానికి పరిమితం చేయడం అన్నది నాకు నచ్చదు. ఇండస్ట్రీలో చాలా మంచి నటులున్నారు. అందరిని కొత్త కోణంలోనే చూడాలనుకుంటాను. అలాగే నన్ను కూడా. పెళ్లి చూపులు రిలీజైన తరువాత ఘాజీ విడుదలైంది. ఆ సినిమాలో నేను సీరియస్ పాత్రలో కనిపించినా థియేటర్లలో తెరపై నన్ను చూసిన ప్రేక్షకులు నవ్వుకున్నారు. అప్పుడే నిర్ణయించుకున్నాను. నా పాత చిత్రాల్ని మర్చిపోయే స్థాయిలో నేను ఏదైనా చేయాలని మల్లేశంని సవాల్‌గా తీసుకున్నాను. వైఫ్ ఆఫ్ రామ్, కణం చిత్రాల్లో గత చిత్రాలకు భిన్నంగా నటించాను. అవిచ్చిన ధైర్యంతోనే మల్లేశంలో నటించాను.

**ప్యాడ్‌మెన్, మాంజీల తరువాత..**

శారాజీ పేట అనే ఓ మారుమూల గ్రామంలో పుట్టి మధ్య తరగతి ఇబ్బందుల్ని ఎదుర్కొని మగ్గం నేసే చేనేత కళాకారుడిగా పేరు తెచ్చుకుని అమ్మ బాధ చూడలేక ఆసు యంత్రాన్ని కనిపెట్టాలన్న తపనే ఈ చిత్రానికి ప్రధాన బలం. ఇంత కంటే నేను గొప్ప ప్రేమకథను వినలేదు. ఒక కొడుకు తల్లి కోసం ఇంత చేయగలడా? అనిపించింది. ఆరవ తరగతి డ్రాపౌట్ ఇంత అచీవ్ చేయగలరని ఎవరూ ఊహించరు. మల్లేశం టెడ్ టాక్ చూసినప్పుడు ఆయనలో ఎంత అవగాహన పెరిగితే ఇంతటి అసాధారణమైనది సాధించగలడు అనిపించింది.

**కొత్త ఒరవడికి శ్రీకారం..**

సినిమాలో పనిచేస్తున్న మహిళలపై మగవాళ్లు శారీరకంగా ఎలాంటి ఇబ్బందులు కలిగించ కూడదని ఖచ్చితమైన నిబంధనలు పెట్టుకున్నాం. 24 శాఖలకు సంబంధించిన వారిలో ఎవరైనా ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించినా? అది రుజువైతే అతన్ని సినిమా నుంచి తొలగించడంతో పాటు సదరు మహిళకు జరిగిన నష్టపరిహారాన్ని సదరు వ్యక్తి నుంచి వసూలు చేయాలని నిబంధనలు పెట్టుకున్నాం. ఇది కీలక పాత్ర నుంచి ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. ఇలాంటి నిబంధనలతో ఈ సినిమా తెలుగు చిత్ర పరిశ్రమలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టడం శుభపరిణామంగా భావిస్తున్నాను.



# సరదాల సవారి



నందు, ప్రియాంకశర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'సవారి'. సాహిత్ మోత్‌కూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంతోష్ మోత్‌కూరి, నిషాంక్‌రెడ్డి కుడితి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్ శుక్రవారం విడుదలైంది. గుర్రం కళ్లెం చేత పట్టుకొని నందు, మద్యం సీసాతో పెళ్లికూతురు గెటప్‌లో ప్రియాంకశర్మ ఇందులో కనిపిస్తున్నారు. నిర్మాతలు మాట్లాడుతూ 'న్యూ ఏజ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. వాస్తవికతను ప్రతిబింబిస్తూ ఆసక్తిని పంచుతుంది. గుర్రం పాత్ర కీలకంగా ఉంటుంది. 'బంధం రేగడ్' అనే ఇండిపెండెంట్ సినిమాతో ప్రతిభను చాటుకున్న సాహిత్ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్నాయి' అని తెలిపారు. శ్రీకాంత్‌రెడ్డి గంటా, మ్యాడీ, జీవన్ ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శేఖర్ చంద్ర, సినిమాటోగ్రఫీ: మోనిశ్ భూపతిరాజు.

# పాయల్ రాజ్‌పుత్ అరుంధతి-2

'ఆర్ఎక్స్ 100' చిత్రంలో నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్రలో చక్కటి అభినయాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నది పాయల్ రాజ్‌పుత్. ఈ చిత్ర అనూహ్య విజయంతో తెలుగులో బిజీగా మారిపోయింది ఈ సొగసరి. అగ్ర హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు ప్రయోగాలకు ప్రాధాన్యతనిస్తున్నది పాయల్ రాజ్‌పుత్. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'అరుంధతి-2'. శ్రీ శంఖుచక్ర ఫిలింస్ పతాకంపై కోటి తూముల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో చిత్రీకరణ ప్రారంభంకానుంది.



# అనాధలను, వృద్ధులను ఆప్యాయంగా చూసుకోవాలి

- ప్రేమసమాజం అభివృద్ధికి సహకరిస్తా
- విరాళంగా రూ. 50 వేలు ప్రకటన
- ప్రేమసమాజంలో ఉప ముఖ్యమంత్రి జన్మదినవేడుకలు



విశాఖపట్నం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పాముల పుష్ప శ్రీ వాణి తన జన్మదినోత్సవ వేడుకలను ప్రేమ సమాజంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. అనాద పిల్లలు, వృద్దుల ఆప్యాయత, ఆనందాల నడుమ కేకును కట్ చేసి వారికి తినిపించారు. వృద్ధుల ఆశీర్వాదాలను పొందారు. వృద్ధ మహిళలను చూస్తుంటే ఈ మద్యే చనిపోయిన తన తల్లి గుర్తుకు వస్తుందంటూ అనాద పిల్లలను, వృద్దులను ఆప్యాయంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. వృద్దులకు బట్టలు, దుప్పట్లు, పండ్లు, పిల్లలకు స్కూల్ బ్యాగ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రేమ సమాజం అభివృద్దికి పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల జీతంలో రూ.50 వేలు ప్రేమ సమాజానికి విరాళంగా ప్రకటించారు. అంతకు ముందు ఆమె వృద్ద మహిళలు, పురుషులు నివాసం ఉంటున్న విభాగాలను సందర్శించి వారిని ఆప్యాయంగా పలుకరించారు. వారి సాదక బాధలను అడిగి తెలుసుకున్నారు. ప్రేమ సమాజంలో వారికి సౌక్యంగా ఉందా లేదా అని ఆరాతీశారు. వారికి పండ్లు, సీట్లు అందజేశారు. వంటశాలను సందర్శించి అక్కడ తయారుచేస్తున్న ఆహార పదార్థాలను రుచిచూస్తూ పరిశీలించారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయిన తదుపరి తొలిసారిగా ప్రేమ సమాజానికి వచ్చిన ఆమెకు ప్రేమ సమాజం పాఠశాల విద్యార్థులు పుష్పాలతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆమె ప్రేమ సమాజ స్థాపకుల నిర్యాణ మందిరం సందర్శించి పూలగుచ్చాలతో నివాళులు అర్పించారు. శాంతి కపోతాలను గాలిలోకి ఎగురవేశారు..

అరుకు శాసన సభ్యులు చెట్టి పల్గుణ, పాడేరు శాసన సభ్యులు కె.భాగ్యలక్ష్మి, రెవిన్యూ డివిజనల్ అధికారి తేజ్ భరత్ , ప్రేమ సమాజం అద్యక్షులు కంచర్ల రామబ్రహ్మం, కార్యదర్శి మట్టపల్లి హనుమంతరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నగర వైకాపా కార్యాలయంలో..

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆంధ్రరాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటి అమలుకు పాటుపడే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఉపముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం తన జన్మదిన వేడుకలను నగర వైసీపీ కార్యాలయంలో అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ సమర్ధవంతమైనటువంటి సుపరిపాలన కేవలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి వలనే సాధ్యపడుతుందని, నిరంతరం ప్రజా సేవకు అంకితమై రాష్ట్ర అభివ ృద్ధికి పాటుపడే సీఎం జగన్మోహన్ రెడ్డి వెంట తామందరం నడుస్తామని చెప్పారు. గతప్రభుత్వాలు చేసిన దోపిడీని బట్టబయలు చేసి ప్రజాహిత పాలన అందిస్తామని అన్నారు. అలాగే హామీల అమలు విషయంలో ఇప్పటికే ప్రజలందరూ వైసీపీ చిత్తశుద్దిని గమనించారని, టీడీపీ హయాంలో అటకెక్కిన హామీల పర్వంలా కాకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకునే నైజం తమదని భుజం తట్టుకున్నారు. కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నగర వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోర్టు అభివృద్ధి పనులకు మద్దతిస్తా

## యంపీ ఎంవివికి పోర్ట్ ఘన సన్మానం



విశాఖ సిటీః విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు ఎంవివి సత్యనారాయణను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ డెప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోర్ట్లో చేపడుతున్న అభివ ృద్ధి పనులు, ఎగుమతులు, దిగుమతులు, సిఎస్ఆర్ పనులను డిప్యూటీ చైర్మన్ ఎంపీ కి వివరించారు. పోర్ట్ చేపడుతున్న అభివ ృద్ధి కార్యకలాపాల పట్ల ఎంపీ ఎంవివి సత్యనారాయణ సంతృప్తి వ్యక్తం చేశారు. పోర్ట్ చేపడుతున్న అభివృద్ధి పనులకు తన మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ న్యాయాధికారి బాపిరాజు, పెర్సనల్ అధికారి కనకరాజు పాల్గొన్నారు.

# జనరంజక పాలన చేయండి



విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, ఉత్తర పీఠాధికారి స్వాత్మానందేంద్ర స్వామిని విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ శనివారం దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామీజీ ఆశీస్సులందిస్తూ ప్రజారంజకంగా పరిపాలన సాగించాలని, జగన్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రముఖంగా దీవించారు.

# క్రీడోత్సాహానికి ప్రోత్సాహాన్నివ్వండి

## ఒలింపిక్ రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్



విజయనగరం :క్రీడారంగానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని దానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా అవసరమని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. శనివారం ప్రపంచ ఒలింపిక్ దినోత్సవ సందర్భంగా ఒలింపిక్ రన్ ను స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరబధ్రస్వామి, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ పరుగు గంటస్థంభం మీదుగా మూడులాంతర్లు, డిసిసిబి, కోట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్కూల్‌లో, కాలేజీలో ఆట స్థలాలు, మౌలిక సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా రాజీవ్ స్టేడియంలో గతంలో హుదూద్ వల్ల పడిపోయిన వాటిని యుద్ధప్రాతిపదిక నిర్మించామని అన్నారు. అలాగే పార్కులు , కోడిరామ్మూర్తి వ్యాయామశాల అభివృద్ధి చేసుకోవడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 100 షటిల్ కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరబధ్రస్వామి మాట్లాడుతూ యువ క్రీడాకారులను తయారుచేయడమే ఒలింపిక్ డే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. కబాడీ, వెయిట్ లిఫ్టింగ్ తదితర పోటీల్లో జిల్లా రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళారని వారి ప్రేరణ, స్ఫూర్తిగా తీసుకుని వెనుకబడిన జిల్లాని సమిష్టిగా పనిచేసి అభివృద్ధి బాటలో నడపాలన్నారు. రాజకీయ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అవినీతి రహిత, లంచగొండులేని పరిపాలన అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జె.సి-2 జె.సీతారామారావు, సెట్విజ్ సిఇఒ బి.శాంతి, డిఇఓ జి.నాగమణి, జిల్లా టూరిజం అధికారి పి.ఎన్వి లక్ష్మీనారాయణ, డిసిఓ ఎస్.వెంకటరావు, డి.పి.ఓ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వర్మ, ఛీఫ్‌కోచ్ మరియా, జిల్లా ఒలింపిక్ సంస్థ అధ్యక్షులు , కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## హజ్రత్ ముఖ్తియార్ అలీ అశ్రమం 17వ వార్షికోత్సవ వేడుకలు ..



విశాఖపట్నంః ఈనెల 24న మధురవాడ శ్రీ వలి నగర్ వద్ద హజ్రత్ ముఖ్తియార్ అలీ అశ్రమం 17వ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహిస్తునట్లు అశ్రమం చైర్మన్ ఎం .డి అహ్మద్ ఒక ప్రకటనతో తెలియజేశారు .

ఈమేరకు 24న సోమవారం ఉదయం 6 గంటలకు ఫకీర్ మేళా , 9 గంటలకు చందనోత్సవ ర్యాలీ, 25న మంగళవారం ఉదయం వినోద కార్యక్రమం, మద్యాహ్నం 12 గంటలకు పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ మద్యాహ్నం 1 గంటకు పెద్ద ఎత్తున భక్తులకు దావత్ ( అన్నదానం ) నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు యావన్మందీ పాల్గొనవలసినదిగా కోరారు.




# ‘రక్షా హరికృష్ణ’ జూనియర్ కళాశాలకు నామకరణం

## విద్యతోనే దేశ పురోభివృద్ధి.. జీవితాంతం ప్రజాసేవలోనే మంత్రి మల్లాడి



యానాంః శివారు ప్రాంతమైన టువంటి గిరింపేట పేట గ్రామంలోని శనివారం ఉదయం నూతన జూనియర్ కళాశాల ఏర్పాటుకు సంబంధించి రెండు తరగతి గదులను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు, పరిపాలన అధికారి శివ రాజ్ మీనలు ప్రారంభించారు. స్థానిక విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క ృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమని అన్నారు. తన 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో గుర్తుండిపోయే విధంగా అభివ ృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. పదో తరగతి తర్వాత గిరియాం పేట, సావిత్రి నగర్ గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు యానం వచ్చి చదువుకునేందుకు కొందరు తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో వారి చదువులను మధ్యలోనే ఆపేసి కొందరు పిల్లలకు బాల్యవివాహాలను జరిపిస్తున్నారని తన ద ృష్టికి రావడంతో ఈ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు గాను అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ఎట్టకేలకు తరగతి గదులు ప్రారంభించు కునేందుకు అనుమతి లభించిందన్నారు. యానాం మాజీ ఎమ్మెల్యే దివంగత రక్ష హరిక ృష్ణ పేరును ఈ కళాశాలకు పెట్టడం జరిగిందని, దీనికి సంబంధించి పుదుచ్చేరి క్యాబినెట్లో నోట్ పెట్టడం జరిగిందన్నారు. ఈ కళాశాలను ఆపించేందుకు పలువురు వ్యతిరేక పార్టీ వారు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ ఈరోజు పాఠశాలలో కళాశాల తరగతి గదులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యతోనే దేశ పురోభివ ృద్ధి ఏర్పడుతుందని నమ్మిన వ్యక్తి గా వెనుకబడిన గ్రామంలో ఉన్నత విద్యను అందించేందుకు గాను తాను అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గిరియాం పేట లో కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు, అనుమతితో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే భూమి పూజ చేయడం జరిగిందని, మరికొద్ది రోజుల్లోనే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం జరుగుతుంది అని, దిని ద్వారా ఎంతో మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తు జరుగుతుందన్నారు. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్ లకు మూడు విడతలుగా ఈ నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. ఇంజనీరింగ్ కళాశాలకు అబ్దుల్ కలాం పేరును నామకరణం చేయడం జరిగిందని, ఈ నోట్ ను క్యాబినెట్ లో పెట్టడం జరిగిందని ఆయన అన్నారు.

అదేవిధంగా పరిపాలన అధికారి శివరాజ్ మీన మాట్లాడుతూ చిన్న ప్రాంతమైన యానం నియోజకవర్గం లోని ఎంత అభివ ృద్ధి జరగడం యానాం ప్రజల అద ృష్టమన్నారు. పలువురు ఈ అభివ ృద్ధిని అడ్డుకునేందుకు తప్పుడు ఫిర్యాదులు తన వద్దకు తీసుకు వస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ఏదైనా తప్పు జరిగితే జరిగిందని చెబితే తక్షణ చర్యలు చేపడతామని తప్పుడు ఫిర్యాదు తో తమ సమయాన్ని వ ృధా చెయవద్దు అని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు ఈ జూనియర్ కళాశాల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాలే సాయినాథ్ ,మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజ, ప్రజా పనుల శాఖ ఈ ఈ రాందాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు త్రిమూర్తులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, గిడ్ల చంద్ర రావు , మల్లాడి సత్తి బాబు ,చింతా వెంకటేశ్లు ,ఇజ్రాయెల్ ,ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com